సాక్షి 24|7

వికారాబాద్

గురువారం 24-8-2017



మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించండి.. సెల్ఫీ తీసి పంపండి

రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయ విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి. మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి **9705444548** నంబర్‌కు వాట్సప్ చేయండి. మీ పేరు, చిరునామా కూడా పంపండి. ఎంపిక చేసిన ఫొటోలను ఆదివారం సంచికలో ప్రచురిస్తాం.

కార్పొరేట్ సేవలు

- రూ. కోటితో జిల్లా ఆస్పత్రి అభివృద్ధి
- ప్రైవేటుకు దీటుగా వైద్య సేవలు
- వారం రోజుల్లో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు
- త్వరలో 'డయాలసిస్' ప్రారంభిస్తాం..
- కలెక్టర్ దివ్య



తాండూరు జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న కలెక్టర్ దివ్య

వివరాలు 2లో ▶

సాక్షి పాఠకులు



నేటి సంచికతో వినాయక వ్రతకల్పం ప్రత్యేక అనుబంధం ఉచితంగా అందుకోగలరు.

ఆసరా కోసం ఆశగా!



బషీరాబాద్ : పింఛన్ కోసం ఎండలో ఎదురు చూస్తున్న వృద్ధులు, వితంతు మహిళలు

నెల వచ్చిందంటే 'ఆసరా' కోసం ఆశగా ఎదురు చూసే ఎంతో మంది పింఛన్ లబ్ధిదారులకు కష్ట కాలం వచ్చింది. పింఛన్ డబ్బులు చెల్లింపులు జరిపే గ్రామీణ డాక్ సేవకులు సమ్మెబాట పట్టడంతో పోస్టాఫీసుల ద్వారా అందే పింఛన్లు ఆగిపోయాయి. దీంతో వృద్ధులు, వితంతువు, ఒంటిరి మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం లేచింది మొదలు తపాలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం పింఛన్ డబ్బు విడుదల చేసినా.. డాక్ సేవకుల సమ్మె కారణంగా ఇప్పట్లో వీరికి డబ్బు అందే పరిస్థితి కనిపించడం లేదు.

90 వేల మంది ఎదురుచూపులు

- గ్రామీణ డాక్ సేవల సమ్మెతో ఇబ్బందులు
- ఇబ్బందుల్లో వృద్ధులు, ఒంటరి మహిళలు
- ఇప్పటి వరకు రూ.3 కోట్ల చెల్లింపులు
- నిలిచి పోయిన రూ.9 కోట్ల పంపకాలు

బషీరాబాద్(తాండూరు):

జిల్లాలోని 18 మండలాలు, రెండు మున్సిపాల్టీలు కలిపి మొత్తం 1,05,975 ఆసరా పింఛన్‌దారులకు ప్రతి నెలా రూ.12 కోట్లు పంపిణీ చేస్తున్నారు. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ప్రతి నెలా పోస్టల్ ఖాతాలో జమచేస్తోంది. వీటిని జిల్లా తపాలా, 15 ఉప

మిగతా 2వ పేజీలో ▶

FOCUS

కిట్టు.. హిట్టు..!

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తోంది. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.

– సాక్షి, వనపర్తి

పూర్తి కథనాలు 9లో

కార్మిక సంక్షేమానికి అలుపెరగని పోరు

- టి.ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 రాష్ట్ర అధ్యక్షుడు పద్మారెడ్డి
- వికారాబాద్‌లో విద్యుత్ కార్మిక సంఘం ఎన్నికల ప్రచారం

వివరాలు 16లో ▲

మట్టి గణపతులనే వాడుదాం



హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఇందులో భాగంగా మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించాలని ప్రెస్‌క్లబ్ పాలకవర్గం సూచించింది. బుధవారం ప్రెస్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్‌లో క్లబ్ అధ్యక్షులు రాజమౌళి చారి, ప్రధానకార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డిలు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పర్యావరణానికి హానికరమన్నారు. ఇప్పటికే ప్రజల్లో అవగాహన వచ్చిందని, మరింత రావాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

మట్టి ప్రతిమల పంపిణీ

సాక్షి, హైదరాబాద్: విదేశీకార్ల సంస్థ 'హుందయ్ మోటార్స్' పర్యావరణ పరిరక్షణలో భాగంగా హైదరాబాద్‌లోని తమ సంస్థలో పని చేస్తున్న సుమారు 800 మంది ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసింది. కాలుష్య నివారణ కోసం తమవంతు సహకారం అందజేయనున్నట్లు ప్రకటించింది.

కార్పొరేట్ సేవలు

తాండూరు:

జిల్లా ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయిలో మార్చి మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని కలెక్టర్ దివ్య అన్నారు. బుధవారం ఆమె ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆస్పత్రి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆస్పత్రిలోని వార్డుల్లో కలియదిరిగి అభివృద్ధి పనులపై ఆర్కిటెక్, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లా ఆస్పత్రిలో విశాలమైన భవన సముదాయాలున్నా.. నిర్వహణ లేకపోవడంతో పాడుబడ్డ భవనాన్ని తలపిస్తున్నాయని తెలిపారు. టీఎస్ఎంఐడీసీ ద్వారా రూ. కోటి మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో ఆస్పత్రి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరుస్తామన్నారు. ప్రతి రోజూ ఆస్పత్రికి 1,500 మంది రోగులు ఆస్పత్రిలో వైద్యం చేయించుకునేందుకు వస్తున్నారన్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించడం జరిగిందని వివరించారు. మరో విడతలో ఆస్పత్రిని అభివృద్ధి చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ రూ.15 లక్షలు కేటాయించారని జిల్లా కలెక్టర్ నిధుల నుంచి రూ.85 లక్షలు సమకూర్చాల్సి ఉందని, అయితే లోటు బడ్జెట్ ఉందన్నారు. త్వరలోనే మరో రూ.కోటి నిధులతో అభివృద్ధి పనులను చేపడతామన్నారు. అంతే కాకుండా మర్పల్లి ఆస్పత్రికి రూ.20 లక్షలు, వికారాబాద్ ఏరియా ఆస్పత్రికి రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమన్నారు.



అధికారుల సమీక్షలో కలెక్టర్ దివ్య, చిత్రంలో సబ్ కలెక్టర్ ఝూ, ఆస్పత్రి సూపరింటెండెంట్ శేఖర్

ట్రామాకేర్‌పై హామీ ఇవ్వలేను..

జిల్లా ఆస్పత్రిలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుపై ఎలాంటి హామీని ఇవ్వలేనని విలేకరులు అడిగిన ప్రశ్నకు కలెక్టర్ జవాబు ఇచ్చారు. జిల్లా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తయిందన్నారు. బ్లడ్‌బ్యాంక్ కోసం నియమించిన వైద్య సిబ్బందికి శిక్షణ పొందుతున్నారని తెలిపారు. మరో వారం రోజుల్లో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు, అదేవిధంగా డయాలసిస్ కేంద్రాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. కలెక్టర్‌తో పాటు తాండూరు సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝూ, ఆస్పత్రి సూపరింటెండెంట్ భాగ్యశేఖర్‌గౌడ్, తహసీల్దార్ రాములు, సిబ్బంది తదిరులున్నారు.

ఆసరా కోసం ఆశగా!

▶ మొదటి పేజీ తరువాయి

తపాలా, 160 శాఖ తపాలా కార్యాలయాల ద్వారా గ్రామీణ డాక్ సేవక్‌లు గ్రామాల్లో లబ్ధిదారులకు వేలి ముద్ర తీసుకొని పంపిణీ చేస్తారు. అయితే వారు సమ్మెలో ఉండడంతో తాండూరు, వికారాబాద్ బల్దియాల్లో బ్యాంకుల ద్వారా, కొన్ని ఉప తపాలా కార్యాలయాల ద్వారా ఇప్పటి వరకు కేవలం రూ.3 కోట్లు మాత్రమే పంపిణీ చేయగలిగారు. ఇంకా రూ.9 కోట్ల నిధులు పోస్టల్ ఖాతాల్లోనే మూలుగుతున్నాయి. దీంతో జిల్లాలోని 39,199 మంది వృద్ధులు 48,388 వితంతులు, 12,736 దివ్యాంగులు, 4,348 ఒంటరి మహిళలు, 473 గీత కార్మికులు, 176 మంది చేనేత కార్మికులు ఉన్నారు. అయితే ఆగస్టు నెలలో పింఛన్ అందక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళ, బుధవారాల్లో కొంత మంది వృద్ధులు, వితంతువులు బషీరాబాద్ ఉప తపాలా కార్యాలయం వద్ద ఎండలో గంటల తరబడి పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు కాశారు. 80 ఏళ్ల పండుటాకులు క్యూలో నిలబడి స్పృహతప్పి పడిపోయారు. మండల కేంద్రానికి చెందిన సతీష్ అనే ఓ దివ్యాంగుడికి రెండు చేతులూ లేవు. గ్రామ కార్యదర్శే వేలిముద్ర వేసి పింఛన్ ఇవ్వవాల్సి ఉన్నా.. వారం రోజులుగా రేపు మాపు అంటూ తన కార్యాలయం చుట్టూ తిప్పకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు.

సమ్మెలో గ్రామీణడాక్ సేవక్‌లు

తమకు శ్రమకు తగ్గా వేతనం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను అసలు ఉద్యోగులుగానే గుర్తించకుండా రోజు గంటల తరబడి పని చేయించుకుంటోందని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ డాక్ సేవక్‌లు చేస్తున్న సమ్మె పది రోజులకు చేరింది. జిల్లాలోని 276 మంది గ్రామీణడాక్ సేవక్‌లు విధులు బహిష్కరించి ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో ఆసరా పింఛన్ల పంపిణీకి బ్రేక్ పడింది. ప్రభుత్వం ఇప్పటి వరకు వారిని చర్చలకు పిలువక పోవడంతో సమ్మె ఇంతలో ముగిసే పరిస్థితులు కనిపించడం లేదు.



వికారాబాద్‌లో సమ్మె చేస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌లు

నియోజక వర్గాల వారీగా ఆసర పింఛన్లు ఇలా..

	వృద్ధులు	వితంతు	దివ్యాంగులు	గీత	నేత	ఒంటరి	బీడీ
తాండూరు	10,153	15,086	3,742	120	60	1,318	25
వికారాబాద్	12,043	14,719	3,592	102	23	1,168	01
పరిగి	9,256	10,630	3,070	65	17	945	00
కొడంగల్	7,747	7,953	2,332	186	76	917	29

వారం రోజులుగా తిరుగుతున్నా



పింఛన్ కోసం బషీరాబాద్ తపాల కార్యాలయానికి వారం రోజులుగా తిరుగుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. రోజు గంటల తరబడి లైన్‌లో నిలబడలేక పోతున్నా. పింఛన్ పైసలు వస్తే దవాఖానాకు వెళ్లి చూపించుకోవాలి. చాయ్ తాగడానికి కూడా పైసల్ లేవు. చాలా ఇబ్బందిగా ఉంది. అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు.
– సక్రునాయక్, వృద్ధుడు, బషీరాబాద్

పింఛన్ వస్తేనే భోజనం..



వృద్ధాప్య పింఛన్ కింద ప్రభుత్వం నెలనెలా రూ. 1000 ఇస్తోంది. వాటితో ఇంటికి కావాల్సిన రేషన్ సరుకులు, కూరగాయలు కొనుగోలు చేస్తా. అవి రాక పోతే పస్తులే. పని చేద్దామన్నా.. శరీరం సహకరించడం లేదు. పింఛన్ ఇస్తేనే.. ఐదు వేళ్లు నోట్లో పోతాయి. ఈ పరిస్థితిల్లో పోస్టాఫీసు వాళ్లు సమ్మె చేస్తుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. – వెంకటమ్మ, వృద్ధురాలు, ఎక్మాయి

ఆందోళన చెందవద్దు..



పింఛన్ రాలేదని ఆందోళన చెందవద్దు. ప్రభుత్వం అందరికీ పింఛన్ డబ్బులు విడుదల చేసింది. గ్రామీణ డాక్ సేవక్‌ల సమ్మె కారణంగా పింఛన్ పంపిణీలో ఆలస్యమవుతోంది. త్వరలోనే డాక్‌సేవక్‌ల సమస్య పరిష్కారం అవుతుంది. అది రాష్ట్రస్థాయిలో ఉన్న సమస్య. వీరి సమస్య తీరగానే.. లబ్ధిదారులందరికీ పింఛన్లు అందజేస్తాం.
– జాన్సన్, పీడీ, డీఆర్‌డీఏ

సమ్మె విరమించం..



ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి. జీడీఎస్‌లకు 8 గంటల పనిని, సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలి. ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పు ప్రకారం పింఛన్ విధానాన్ని అమలు చేయాలి. కనీస వేతనం రూ.18,000 ఇవ్వాలి. టార్గెట్లు, వేధింపులు తక్షణం ఆపివేయాలి. లేని పక్షంలో సమ్మె విరమించం. – ఆరిఫ్, ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ జిల్లా కార్యదర్శి

గణపతి దీక్ష పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్: ఖైరతాబాద్ మహాగణపతి దీక్ష పోస్టర్‌ను ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి ఆవిష్కరించారు. బుధవారం మహాగణపతి వేదిక వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఆగస్టు 6వ తేదీ వరకు దీక్షలో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సింగరి సుదర్శన్, శిల్పి రాజేంద్రన్, మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సిబ్బందికి మట్టి విగ్రహాల పంపిణీ

సాక్షి, హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తాము తయారుచేసిన వినాయక మట్టి ప్రతిమలను అసెంబ్లీ సిబ్బందికి అందజేశారు. అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ సదారం, డిప్యూటీ సెక్రటరీలతో పాటు సిబ్బందికి అందజేశారు. పాఠశాల చైర్మెన్ లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల సందడి...

సాక్షి, హైదరాబాద్: భెల్‌లోని బీవీబీ స్కూల్ విద్యార్థులు బుధవారం మట్టి వినాయకుడి విగ్రహాలు తయారుచేసి సందడి చేశారు. తాము సేకరించి తెచ్చిన మట్టితో విగ్రహాలను చూడముచ్చటగా తయారు చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఇందులో భాగంగా మట్టి వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

లోపించిన నిఘా నేత్రం..

ప్రమాదాలు, చోరీలు తదితర ఘటనల ఛేదనకు సీసీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తాయి. నేరాలను అరికట్టడం, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి. అలాంటి కెమెరాలు తాండూరులో ప్రస్తుతం పనిచేయడం లేదు. కీలకమైన గణేశ్ ఉత్సవాలు, బక్రీద్ రాబోతున్నాయి. ఈ సమయంలో సీసీలు పని చేయకపోతే కష్టమే.



తాండూరులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

- తాండూరులో పనిచేయని సీసీ కెమెరాలు
- నేరాలు జరిగితే ఆధారాలు దొరకడం కష్టం
- ఉత్సవాలు ఉన్నా అప్రమత్తం కాని పోలీసులు

తాండూరు:

ఇటీవల జరిగిన ఓ హత్య కేసులో సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. ఆ విధంగా కీలక పాత్ర పోషించిన సీసీ కెమెరాలు తాండూరులో ప్రస్తుతం పనిచేయడం లేదు. పోలీసులు అధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సిన నిఘానేత్రాలు పనిరాకుండా పోయాయి. తాండూరులో శాంతి భద్రతలను అదుపులో ఉంచేందుకు ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు (సీసీ కెమెరాలు) పనిచేయడం లేదు. తాండూరులోని ఇందిరాచౌక్, శివాజీచౌక్, అంబేడ్కర్ చౌక్, వినాయక్‌చౌక్, రైల్వేస్టేషన్, విలియమూన్ సర్కిల్‌ల్లో పోలీసు శాఖ అధికారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. చోరీలు, అసాంఘిక కార్యక్రమాలు, హత్య, దొంగతనాలు జరిగితే వెంటనే సీసీ కెమెరాలు పరిశీలించేవారు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసు అధికారులు పదుల సంఖ్యలో కేసులను ఛేదించారు. ఇటీవల సంచలనం సృష్టించిన సాయిపూర్‌కు చెందిన యువకుడు గతనెలలో కిడ్నాప్ చేసి హత్యకు గురైతే సీసీ కెమెరాల ఆధారంగానే పోలీసులు కేసును ఛేదించారు. ఆ విధంగా ఉపయోగపడిన సీసీ కెమెరాలు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. తరచూ సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో నేరాల నియంత్రణ, అడ్డుకట్టకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. పది రోజులుగా సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో నిఘా వ్యవస్థ లోపించింది. వినాయక చవితి ఉత్సవాలు, బక్రీద్ సందర్భంగా ప్రశాంతంగా జరగాలంటే సీసీ కెమెరాలు అవశ్యం. సీసీలు పనిచేస్తే శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

రెండు రోజుల్లో అందుబాటులోకి..



సీసీ కెమెరాలు పని చేయకపోవడం వాస్తవమే. సాంకేతిక లోపం కారణంగా పని చేయడం లేదు. హైదరాబాద్ నుంచి సిబ్బంది వచ్చి మరమ్మతు పనులు చేయాలి. రెండు రోజుల్లో పనిచేసేలా చర్యలు తీసుకుంటాం.

– నాగార్జున, ఎస్సై, తాండూరు

ఆత్మహత్యకు పాల్పడిన మహిళ మృతి

బషీరాబాద్(తాండూరు): తీవ్రంగా కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ మహిళ బుధవారం మృతి చెందింది. బషీరాబాద్ ఎస్ఐ షర్ఫొద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. బషీరాబాద్ మండలంలోని మంతట్టి గ్రామానికి చెందిన మాణిక్యమ్మ (50) మతిస్థిమితం లేదు. ఈ నెల 19వ తేదీన ఇంట్లో కిరోసిన్ ఒంటిపై పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు అడ్డుకోవడంతో తీవ్ర గాయాలతో బయటపడింది. ఆమెను తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించి అక్కడి వైద్యులు సూచన మేరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె బుధవారం మృతిచెందింది. శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



పూడూరు (పరిగి): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతున్న ఓ వ్యక్తి బుధవారం మృతి చెందారు. చన్గోముల్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 20వ తేదీన రాత్రి మన్నెగూడ బస్టాండ్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి (40)ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బాధితుడిని వికారాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. అయితే మృతుడి వివరాలు తెలియరాలేదు. మృతుడి ఒంటిపై 'రన్ ఫర్ జీసెస్ మెథడిస్ట్ చర్చ్ వికారాబాద్' అనే పేరుగల టీషర్టు వేసుకున్నాడు. మృతదేహాన్ని వికారాబాద్ మార్చురీలో భద్రపరిచామని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన యువకులకు కౌన్సెలింగ్

వికారాబాద్ అర్బన్: అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ చేస్తున్న ఇద్దరు డిగ్రీ విద్యార్థులను బుధవారం షీటీమ్ వికారాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో అదుపులోకి తీసుకుంది. షీ టీం బృందం సాయంత్రం 4 గంటల సమయంలో ఆర్టీసీ బస్టాండ్‌లో గస్తీలో ఉండగా ఇద్దరు యువకులు అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ చేస్తుండడంతో అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ కార్యాలయానికి తరలించి డీఎస్పీ స్వామి కౌన్సెలింగ్ ఇచ్చి వదిలివేశారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడి అనవసరంగా కేసుల్లో ఇరుక్కోవద్దని విద్యార్థులకు సూచించారు. మరోసారి షీ టీమ్‌కు దొరికితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించి పంపివేశారు.

కోడిగుడ్లలో పురుగులు!

మల్కాన్‌గిరి అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు పంపిణీ



గుడ్డు నుంచి వెలువడిన పురుగులు (వృత్తంలో)

బషీరాబాద్ (తాండూరు): అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతకు పంపిణీ చేసిన కోడిగుడ్లలో పురుగులు కనిపించాయి. ఈ సంఘటన బషీరాబాద్ మండలం మల్కాన్‌గిరిలో బుధవారం కలకలం రేపింది. బాలింత కుర్వ రాజమణి మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో 12 గుడ్లు ఇచ్చారు. వాటిని ఒక ట్రేలో ఆమె ఇంటికి తీసుకెళ్లింది. బుధవారం వాటిని ఉడికిద్దాం అని తీస్తే ఓ గుడ్డులో నుంచి తెల్లటి పురుగులు జారిపడ్డాయి. ఆ గుడ్డుకు రంధ్రం పడి ఉంది. నాలుగు గుడ్లలో కూడా పురుగులు కనిపించాయని సదరు మహిళ 1098 చైల్డ్‌లైన్‌కు ఫిర్యాదు చేసింది. చైల్డ్‌లైన్ ప్రతినిధి హన్మంత్‌రెడ్డి తాండూరు సీడీపీఓ వెంకటలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. పాడైన గుడ్లను పంపిణీ చేయరాదని అంగన్‌వాడీ కేంద్రాలకు ఆదేశించారు. ఎక్కువ కాలం నిల్వ ఉండడం వలన గుడ్లలో పురుగులు చేరినట్లు తెలుస్తోంది. ఘటనపై విచారణ చేస్తామని తెలిపారు.

ఎస్కలేటర్‌పై నుంచి కిందపడి బాలుడికి గాయాలు

సాక్షి, హైదరాబాద్: షాపింగ్ మాల్‌లోని రెండో అంతస్తులో ఉన్న ఎస్కలేటర్‌పై నుంచి కింద పడడంతో బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏఎస్ రావునగర్‌కు చెందిన సుధాకర్, సౌజన్య దంపతులు తమ కుమారుడు అభి రామ్(3)తో కలిసి మంగళవారం కాచిగూడ క్రాస్ రోడ్స్‌లోని బిగ్‌బజార్ షాపింగ్‌మాల్‌కు వెళ్లారు. షాపింగ్ చేస్తుండగా అభిరామ్ సైకిల్‌తో ఆడుకుంటూ రెండో అంతస్తులో ఉన్న ఎస్కలేటర్‌పై నుంచి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు.

ముగ్గురు వైద్యులపై కేసు నమోదు

సాక్షి, హైదరాబాద్: అవయవమార్పిడికి సంబంధించి ముగ్గురు డాక్టర్లపై కేసు నమోదు చేసిన సంఘటన గచ్చిబౌలి పరిధిలో చోటుచేసుకుంది. సీఐ చంద్రకాంత్ కథనం మేరకు.. స్థానిక కాంటినెంటల్ హాస్పిటల్‌లో అవయవ మార్పిడి చేసేందుకు సంతకాన్ని ఫోర్జరీ చేశారని డాక్టర్ ప్రవీణ్‌కుమార్ గత నెల 16న గచ్చిబౌలి పీఎస్ ఫిర్యాదు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ అక్తర్ జుమన్ (45) కిడ్నీ మార్పిడి కోసం గత ఏడాది ఆగస్టులో కాంటినెంటల్ హాస్పిటల్‌లో చేరాడు. తన బంధువు కిడ్నీ దానం చేస్తున్నట్లు చెప్పడంతో హాస్పిటల్‌కు చెందిన ఎథిక్స్ కమిటీ సభ్యులు డాక్టర్ హరీష్ మీనన్, డాక్టర్ గోకుల్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ రమేష్‌కృష్ణ, డాక్టర్ ఎస్.ప్రవీణ్ కిడ్నీ మార్పిడిపై చర్చించగా, కిడ్నీ దానం చేసే వ్యక్తి అతని బంధువు కాదని ప్రవీణ్ వారితో విభేదించారు. అనంతరం వారు తన సంతకాన్ని ఫోర్జరీ చేసి గత దాడి సెప్టెంబర్‌లో కిడ్నీ మార్పిడి చేసినట్లు ఫిర్యాదులోపేర్కొన్నట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు లేఖ రాశామని, ఫోర్జరీకి సంబంధించిన డాక్యుమెంట్లను ఎఫ్‌ఎస్‌ఎల్‌కు పంపినట్లు తెలిపారు. ఫోర్జరీ చేసినట్లు రుజువైతే సదరు డాక్టర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సైబరాబాద్‌లో ఇన్‌స్పెక్టర్ల బదిలీ

11 మందికి స్థాన చలనం

సాక్షి, హైదరాబాద్: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 11 మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. సైబరాబాద్ సీపీ కార్యాలయంలో పనిచేస్తున్న కె.పురుషోత్తంను మాదాపూర్ ఎస్‌వోటీకి, టి.ఆనంద్ రెడ్డిని సీఐ సెల్‌కు, ఏ.సత్తయ్యను కూకట్‌పల్లి ట్రాఫిక్ ఠాణాకు, ఎస్.శ్రీనివాసచారిని పోలీసు కంట్రోల్ రూమ్‌కు, డి.దుర్గాప్రసాదును పేట్‌బషీరాబాద్ డివిజన్ డీఐగా, వీసీఆర్‌లో పనిచేస్తున్న వి.రామకృష్ణను సీపీవో ఐటీ సెల్‌కు, ఎం.రాంబాబును మాదాపూర్ సీసీఎస్‌కు, మాదాపూర్ సీసీఎస్‌లో పనిచేస్తున్న డీవీ రంగారెడ్డిని ఆర్‌జీఐ ఎయిర్‌పోర్టు ట్రాఫిక్ ఠాణాకు, సీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఇటీవల ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన షఫీయుద్దీన్‌ను శంషాబాద్ డివిజన్ డీఐగా, మైలార్‌దేవ్‌పల్లిలో పనిచేస్తూ ఇటీవల ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన జి.సత్యనారాయణను పోలీసు కంట్రోల్ రూమ్‌కు, ఐటీ సెల్‌లో పనిచేస్తున్న పి.రాంచందర్ రావును ట్రాఫిక్ అడ్మిన్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీపీ సందీప్ శాండిల్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మూగజీవాలను తరలిస్తున్న కంటెయినర్ పట్టివేత



బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో నిలిపిన కంటెయినర్

బషీరాబాద్(తాండూరు):

కర్ణాటక నుంచి బషీరాబాద్ మీదుగా హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న 12 ఎడ్లతో కూడిన కంటెయినర్ (ఏపీ 29 టీ 4517)ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ షర్ఫొద్దీన్ వివరాల ప్రకారం.. మైల్వార్ గ్రామ సమీపంలోని కర్ణాటక సరిహద్దులో వాహనాల తనిఖీ చేస్తున్నారు. ఈ సమయంలో కర్ణాటక రాష్ట్రం మల్కేడ్ నుంచి వస్తున్న ఓ కంటెయినర్‌ను ఆపారు. కంటెయినర్‌ను పరిశీలించగా 12 ఎడ్లను తరలిస్తున్నారు. దీనికి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో కంటెయినర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. 12 ఎడ్లను మైల్వార్‌లోని ఓ పాకలో ఉంచారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
32.7°/23.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బొరుసు బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

పాడి-పంట

టమాటా సాగులో కాయ కుళ్లు–నివారణ

కృషి విజ్ఞాన్ కేంద్రం క్రీడానిపుణుడు శ్రీకృష్ణ సూచనలు





కాయ కుళ్లు ఉన్న టమాటాలు



కాయ కుళ్లుతో ఉన్న టమాటాలు

కందుకూరు: కూరగాయల పంటల్లో టమాటా ప్రధానమైన పంట. ఈ పంట కాలంలో ధరల హెచ్చు తగ్గుల మధ్య రైతులు ఎక్కువగా నష్టపోతుంటారు. వర్షాభావ పరిస్థితులు లేదా ఎక్కువ కాలం బెట్టకు లోనైన పంటలో ఒక్కసారిగా నీరందించడం లేదా వర్షాలు పడినప్పుడు మొక్కల్లో ఉన్నట్టుండి పెరుగుదల ప్రారంభమవుతుంది. ఈ సమయంలో మొక్కల్లో కాల్షియం అనే పోషకం లోపంతో కాయ అడుగు భాగం వెడల్పుగా మాడి కుళ్లిపోతుంది. ఈ విషయాన్ని గుర్తించక ఇష్టానుసారంగా మందులు పిచికారీ చేస్తూ రైతులు నష్టపోతున్నారని కృషి విజ్ఞాన్ కేంద్రం క్రీడా నిపుణుడు శ్రీకృష్ణ తెలిపారు. ఆయన రైతులకు పలు సలహాలు, సూచనలు అందించారు. కాల్షియం లోపం గుర్తించక రైతులు తెగుళ్లు, పురుగు మందులు విపరీతంగా పిచికారీ చేసి ఖర్చులు పెంచుకుంటుంటారు. ఈ కుళ్లతో సుమారుగా 30 – 40 శాతం పంట నష్టపోవడమే గాక సస్యరక్షణకు ఖర్చులు పెరుగుతాయి. నేలలో తేమ శాతం తగ్గడం, లవణ గాఢత పెరగడం, వర్షాలు ప్రారంభ సమయంలో ఈ కాల్షియం లోపం ఎక్కువగా కనిపిస్తుంది. నత్రజని ఎరువులు అధిక మోతాదులో వాడటం కూడా ఓ కారణం.

నివారణ చర్యలు:
కాల్షియం నైట్రేట్ అనే పోషక మిశ్రమాన్ని లీటరు నీటికి 5 గ్రాములు కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేస్తే కాయ కుళ్లు పూర్తిగా నివారించవచ్చు.

ఇది పురుగు లేదా తెగుళ్ల మందులతో కలిపి పిచికారీ చేయకూడదు. బెట్ట సమయంలో మాములు నీటిని పిచికారీ చేయడంతో కూడా ఈ సమస్యను అధిగమించవచ్చు.

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాం
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాం
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాం
రూ.500 గదులు– 5 ఖాళీ ఉన్నాం

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాం
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాం
ఆర్జిత బ్రహ్మోత్సవం– 200 ఖాళీ ఉన్నాం

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

చిరు ధాన్యాలతో భూమికి సారం

గోదంగుడలో పంటలను పరిశీలించి శాస్త్రవేత్తలు

ధారూరు(వికారాబాద్): చిరుధాన్యాలతోనే భూమికి సారమని, వాటిని భుజించిన మనిషి ఆరోగ్యంగా ఉంటారని చిరు ధాన్యాల పరిశోధన కేంద్రం హైదరాబాద్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. బుధవారం ధారూరు మండలంలోని గోదంగుడ గ్రామంలో గ్రామీణ్ మాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరుధాన్య రైతుల అవగాహన శిబిరం, క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు చిరుధాన్యాలు పండించిన రైతులతో మాట్లాడారు. గ్రామంలో 28 మంది రైతులకు చిరుధాన్యాల విత్తనాలను పంపిణీ పంట చేతికొచ్చే వరకు మాల్ ఫౌండేషన్ నిర్వాహకులు పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు రైతులకు చిరుధాన్యాల పంటల సాగుపై యాజమాన్య పద్ధతులు వివరించారు. చిరుధాన్యాలు సాగు వల్ల రైతులకు అధిక దిగుబడులతో పాటు భూమిలో సారం పెరుగుతుందన్నారు. చిరుధాన్యాలను సాగు చేయటమే కాకుండా వాటిని వాడిన వారు వివిధ రుగ్మతుల నుంచి కోలుకుంటారని వివరించారు. అయితే చిరుధాన్యాలు పండించిన తర్వాత వాటిని మార్కెట్లో విక్రయించవద్దని, ఈ చిరు ధాన్యాలతో వివిధ రకాలైన రవ్వ, బిస్కట్లు, వర్మీసెల్లీ, ఇథైల్ ఆల్కాహాల్, అటుకులు తదితర ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు.



గోదంగుడ గ్రామంలో కొర్ర పొలాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

'నా గ్రామం, నా గౌరవం' గురించి మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా వచ్చిన నివేదిక ఆధారంగా రైతులు సాగు చేసిన పంటలకు ఎరువులను వాడాలని వారు సూచించారు. రైతులు సాగు చేసిన సజ్జలు, సామలు, కొర్రల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్లు ఎస్ఎస్ రావు, శశిధర్‌రెడ్డి, ముఖేష్, సుబ్బారాయుడు, దీపికా, స్వర్ణ, జాకబ్, వెంకటేశ్వర్లు, సుగన్నలు, గ్రామీణ్ మాల్ ఫౌండేషన్ నిర్వాహకురాలు దివ్య, స్థానికులు తుకారాం, శివకుమార్, రైతులు పాల్గొన్నారు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	130	150



గుంతతో వాహనదారుల చింత



ధారూరు: తాండూరు–వికారాబాద్ ప్రధాన రహదారిలో ధారూరు బస్టాండు వద్ద బీటీ రోడ్డుపై పెద్ద గుంత పడింది. తాగునీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. లీకేజీ అయిన నీరు గుంతలోకి చేరి మడుగులా మారింది. నీటి నిల్వతో రోడ్డు మరింత దెబ్బతిని ప్రమాదకరంగా మారుతోంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

శాంతిభద్రతల పరిరక్షణకు

అందరూ సహకరించాలి

ధారూరు శాంతి కమిటీ సమావేశంలో ఎస్‌ఐ సంతోశ్‌కుమార్, జెడ్పీటీసీ రాములు

మండపాలకు అనుమతులు తప్పనిసరి

కులమతాలకతీతంగా పండగలు జరుపుకుందామని పిలుపు



ధారూరు శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ సంతోశ్‌కుమార్, చిత్రంలో జెడ్పీటీసీ సభ్యుడు పట్లోళ్ల రాములు తదితరులు

ధారూరు: వినాయక ఉత్సవాలను కులమతాలకతీతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు పట్లోళ్ల రాములు సూచించారు. ధారూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన సంఘాలతో కలిసి శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ సంతోశ్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. కొంతమంది దురుద్దేశంతో ఉత్సవాల్లో అలజడులు సృష్టించే అవకాశం ఉందని, ఘర్షణ వాతావరణం తలెత్తకుండా అందరూ సహకరించాలని కోరారు. ఆకతాయిల కారణంగా మత సామరస్యానికి విఘాతం కల్గిస్తారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండపాలకు పోలీసుల అనుమతి తీసుకోవాలని చెప్పారు. డీజేలకు అనుమతి లేదని, రెండు బాక్సులు మాత్రమే పెట్టుకోవాలని స్పష్టం చేశారు. మండపాల వద్ద వలింటర్లు ఉండాలని,, రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వాడరాదని తెలిపారు. రోడ్డుకు అడ్డంగా, ప్రార్థన స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆస్పత్రుల వద్ద వినాయకులను ప్రతిష్ఠించొద్దని సూచించారు. ఊరేగింపులో మద్యం సేవించడం నిషిద్ధమన్నారు. మండపాల వద్ద, వినాయకుల శోభాయాత్రలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని గుర్తుచేశారు.



హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు

సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజునాయక్, కో–ఆప్షన్ సభ్యుడు హాఫీజ్, టీడీపీ, ఎంఐఎం పార్టీల మండల అధ్యక్షులు బాబాఖాన్, మోయిజ్‌ఖురేషి, సర్పంచ్‌లు ఎన్కెతల గోపాల్, పాండునాయక్, దేవుజ్యానాయక్, కావలి రాములు, కేరెల్లి ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు అంజయ్య, రాంచంద్రయ్య, మల్లేశంగౌడ్, వెంకటయ్య, శివకుమార్, రాజుగుప్త, బాబూరావు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

త్రీఆర్స్ విధానం.. విద్యార్థులకు మేలు



ఉపాధ్యాయుల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎంఈఓ గోపాల్

నవాబుపేట: త్రీఆర్స్ విధానం వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఎంఈఓ గోపాల్ తెలిపారు. మండల కేంద్రంలో స్కూల్ కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదవడం, రాయడం, లెక్కలు త్రీఆర్స్ కార్యక్రమాన్ని చాలెంజ్‌గా తీసుకొని బోధించాలని సూచించారు. త్రీఆర్స్ ద్వారా 60 రోజుల్లో ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో కనీస సామర్థ్యాలు సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని చెప్పారు.

సెప్టెంబర్ 1వ తేదీ పింఛన్ విద్రోహ దినం

వికారాబాద్ అర్బన్: సెప్టెంబర్ 1వ తేన పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్, జిల్లా కోశాధికారి బాబూరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత పింఛన్ విధానం తిరిగి అమలు చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న సామూహిక సెలవును ఉద్యోగులు విజయవంతం చేయాలని కోరారు. అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపడతామని, సీపీఎస్ ఎత్తివేసే వరకు ఆందోళనలు చేస్తామని స్పష్టం చేశారు.

సామూహిక సెలవును జయప్రదం చేయాలి



పోస్టర్ విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

వికారాబాద్ అర్బన్: సెప్టెంబర్ 1వ తేదీన జరిగే సామూహిక సెలవును విజయవంతం చేయాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్ కోరారు. వికారాబాద్ కొత్తగడి ఉన్నత పాఠశాలలో సామూహిక సెలవు పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీ తరువాత నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ ఒక శాపమని పేర్కొన్నారు. ఈ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని కోరారు. సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులందరూ సెలవు పెట్టి వికారాబాద్ ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నాకు చేద్దామని చెప్పారు. ఆలంపల్లి దర్గా నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందని, అందరూ విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎఈఏ మండల ప్రధాన కార్యదర్శి రఘునాథ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, సుభాష్, నీల్యా, అపర్ణ, సుజాత, శ్రీలత, ఝాన్సీ, సునీత, సయ్యద్ ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



భోజనం పరిశీలిస్తున్న ఎంపీటీసీ

కుల్కచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఇప్పాయిపల్లి ఎంపీటీసీ సభ్యురాలు సంధ్య సూచించారు. బుధవారం ఇప్పాయిపల్లిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి భోజనం రుచి చూశారు. విద్యార్థులతో మాట్లాడి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరందాములు, పాఠశాల చెర్మన్ చెన్నయ్య ఉన్నారు.

లోకల్ వాయిస్

నర్సాపూర్‌కు బస్సు వేయాలి



ధారూరు: మండలంలోని నర్సాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు వేయాలి. కొండాపూర్‌కలాన్ గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న మా గ్రామానికి బస్సు వేయాలని ఆర్టీసీ అధికారులు, ఎమ్మెల్యేను కోరినా ఎవరూ పట్టించుకోవడం లేదు. కొండాపూర్‌కలాన్ వరకు వచ్చే బస్సును నర్సాపూర్ వరకు పొడిగించాలి.

– రాజు, నర్సాపూర్ గ్రామం

రోడ్లు బాగు చేయాలి



వికారాబాద్ అర్బన్: మున్సిపల్ పరిధిలోని రామయ్యగూడలో రోడ్లు లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో సీసీ రోడ్లు వేసినా శాటిలైట్ పనుల కోసం ఎక్కడికక్కడ తవ్వేశారు. ఇటీవల వర్షాలకు రోడ్లన్ని పాడైపోయాయి. వీధుల్లో వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది. కొన్ని చోట్ల సీసీ రోడ్డు నిర్మాణాల్లేవు. వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ సమస్యలు అధికారులు పరిష్కరించాలి.

– గోపాల్, రామయ్యగూడ

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

గవర్నర్‌కు సహజ గణపతి ప్రతిమ అందజేత

హైదరాబాద్: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని గృహవిజ్ఞాన విభాగం తయారు చేసిన గణపతి విగ్రహాన్ని ఉపకులపతి వి.ప్రవీణ్‌రావు గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్‌కు అందజేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా సహజ రంగులతో గణపతి విగ్రహాలను తయారు చేసే కార్యక్రమాన్ని గత ఏడాది నుంచి చేపట్టింది. విగ్రహాల తయారీలో సింథటిక్ రంగుల వాడకాన్ని తగ్గించడానికి విగ్రహాల తయారీదారులు, హైదరాబాద్ నగర ప్రజలలో అవగాహన తెచ్చే కార్యక్రమాలను ఇరు సంస్థలు సంయుక్తంగా చేపడుతున్నాయి. తయారీదారులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సహజరంగులు అద్దుకున్న గణపతి ప్రతిమను గవర్నర్‌కు అందజేయడం ఆనవాయితీగా వస్తోంది.

ఉత్సవాల వేళ..
జాగ్రత్తలు తప్పనిసరి

వినాయక చవితికి పోలీసుల సూచనలు, సలహాలు

కుల్కచర్ల, (పరిగి):

వినాయక చవితి ఉత్సవాలు అంటే వారంరోజుల ముందు నుంచే గ్రామాలలో, పట్టణాలలో ఆధ్యాత్మిక సందడి కనిపిస్తుంది. గల్లిగల్లీలో గణనాథులను ప్రతిష్ఠిస్తారు. మండపాల వద్ద నిత్యపూజలతో భక్తి పారవశ్యం నెలకొంటుంది. ఈ నెల 25 నుంచి ప్రారంభమై 11 రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో విగ్రహాలు, మండపాల ఏర్పాటు, ఊరేగింపు, నిమజ్జనం చేసే సందర్భాలలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? నిర్వాహకులు ఎలా వ్యవహరించాలి? తదతర అంశాలపై సాక్షి ప్రత్యేక కథనం..

మండలపాల నిర్మాణంలో ..

గణనాథులు కొలువుదీరే మండపాలు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలి. నిర్మాణానికి ఉపయోగించే కర్రలు, సామగ్రి నాణ్యమైనవి వాడాలి. ఇలా చేయడం ద్వారా గాలిదుమారం వచ్చినప్పుడు పడిపోకుండా ఉంటాయి. గణనాథుడి వద్ద దీపాలు వెలిగిస్తుంటారు. వాటి దగ్గర లో వస్త్రాలు, అలంకరణ సామగ్రి, పెట్రోల్, కిరోసిన్, గ్యాస్ లాంటివి ఉంచకూడదు. రహదారికి అడ్డంగా మండపాలను ఏర్పాటు చేయవద్దు.



కుల్కచర్ల మండలం అనంతసాగర్‌లో గతేడాది ఏర్పాటు చేసి మండపం

అప్రమత్తతే ముఖ్యం

సామూహిక వేడుకలు, మండపాల వద్ద భక్తులు బారులు తీరడం సహజం.. ఇలాంటి వేళ చోరీలు జరిగే అవకాశం ఉంటుంది. వీరిపై నిర్వాహకులు నిఘా ఏర్పాటు చేయాలి. అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. వీలైతే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.

విద్యుత్ ప్రమాదాలకు దూరంగా ..

చాలా మండపాల్లో విద్యుత్ కనెక్షన్లు అనధికారంగా తీసుకుంటారు. ఇక్కడే ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుంది. అధికారిక కనెక్షన్ అయితే విద్యుత్ సిబ్బంది వచ్చి పరిశీలించి ప్రమాదాలకు అవకాశం లేకుండా వైరింగ్ వంటివి చేసి కనెక్షను మంజూరు చేస్తారు. మండపాలను విద్యుత్ తీగల కింద ఏర్పాటు చేయొద్దు. విద్యుత్ దీపాల వద్ద పిల్లలు వెళ్లకుండా నిర్వాహకులు జాగ్రత్తపడాలి. అత్యవసర పరిస్థితుల్లో 100, 108 నంబర్లకు ఫోన్ చేసే విధంగా భక్తులకు అవగాహన కల్పించాలి.

అనుమతులు తీసుకోవాలి



వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలి. ఎక్కడ మండపం ఏర్పాటు చేస్తున్నారు? ఎన్ని రోజులతో నిమజ్జనం చేస్తారు? ఎవరు బాధ్యతలు తీసుకుంటారు? అనే విషయాలు రాసి అనుమతి తీసుకోవాలి. డీజేలకు అనుమతి లేదు. మైక్‌సెట్ అనుమతి కోసం డీఎస్పీ దగ్గర అనుమతులు తీసుకోవాలి. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

– చంద్రకాంత్ ఎస్ఐ కుల్కచర్ల

విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలి



వినాయక మండపాలు ఏర్పాటు చేసే వారు విద్యుత్ శాఖ నుంచి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలి. ఎలాంటి అనుతులు లేకుండా కొక్కెలు వేస్తున్నారు. ఇది చాలా ప్రమాదకరం. నిమజ్జనం సమయంలో కూడా కొక్కెలు వేసి లైట్లు వేస్తుంటారు. ఎవరైనా వాటిని తాకితే ప్రమాదాలు చోటు చేసుకుంటాయి.

– రవిచంద్ర, ట్రాన్స్ ఏఈ, కుల్కచర్ల

పీఏసీఎస్‌లకు స్వైపింగ్ యంత్రాలు

ప్రయోగాత్మకంగా ఉప్పరిగూడలో ఏర్పాటు

సాక్షి, హైదరాబాద్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో (పీఏసీఎస్) లావాదేవీలు సులభం కానున్నాయి. ఇబ్రహీంపట్నం మండలంలోని శేరిగూడలో ఉన్న ఉప్పరిగూడ పీఏసీఎస్‌లో డీసీసీబీ సహకారంతో ఐసీఐసీఐ బ్యాంకు లింక్ ద్వారా స్వైపింగ్ మెషీన్లతో సేవలందించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా ఉప్పరిగూడ పీఏసీఎస్‌కు స్వైపింగ్ యంత్రాన్ని అందజేశారు. ఈ పీఏసీఎస్‌లో రూ.200 కోట్ల లావాదేవీలు జరుగుతుంటాయి. మొత్తం 4000 మంది ఖాతాదారులు ఉన్నారు. ఈ స్వైపింగ్ సేవలను బుధవారం సంఘం చైర్మన్ కంబాలపల్లి హన్మంతరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఉప్పరిగూడ పీఏసీఎస్‌లో రోజుకు రూ.30 వేల వరకు నగదు అందిస్తున్నారు. ఇదే సహకార సంఘంలో ఇప్పటికే రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందజేస్తున్నారు.

త్వరలోనే ఏటీఎం యంత్రాలను ఏర్పాటు చేయడానికి కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే డీసీసీబీ ద్వారా రిజర్వు బ్యాంకు కు దరఖాస్తు చేశారు. శాఖాపరమైన అనుమతులు వెలువడగానే శేరిగూడలో ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏటీఎం యంత్రాన్ని ఏర్పాటు చేస్తామని సంఘం సీఈఓ గణేష్ తెలిపారు.

వైఎస్సార్ సీపీ పటిష్టతకు కృషి

- జిల్లా అధ్యక్షుడు కొళ్ల యాదయ్య
- పలువురు యువకులు పార్టీలో చేరిక

పెద్దేముల్(తాండూరు):

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీని పటిష్టపరుస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు కొళ్ల యాదయ్య అన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం తింసాన్‌పల్లిలో జరిగిన వైఎస్సార్ సీపీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతులకు రుణమాఫీ, విద్యార్థులకు స్కాలర్‌షిప్, దళితులకు కూడు, గూడు దక్కింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనేనని అన్నారు. మూడేళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. గ్రామాల్లో యువత టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై విరక్తి చెంది వైఎస్సార్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. తెలంగాణ తెచ్చింది, సాధించిన ఘనత విద్యార్థులదేన్నారు. దళితులకు మూడెకరాల భూమి, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ చేస్తామని అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ ఎందుకు అమలు చేయటం లేదని ఆయన ప్రశ్నించారు. పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు, మండల కమిటీలు వేస్తున్నామన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన పథకాలే ప్రజల మన్ననలు అందుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి వెంకటేశం(రాజు), జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు భానుపవర్, తాండూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్, జిల్లా మైనార్టీ కార్యదర్శి మినాజ్, వికారాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాదయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరిన కార్యకర్తలతో యాదయ్య

పెద్దేముల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ అస్లాం...

పెద్దేముల్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ అస్లాంను ఏక గ్రీవంగ ఎంపిక చేశారు. పెద్దేముల్ గ్రామానికి చెందిన మినాజ్‌ను మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించారు. వారితో పాటు తింసాన్‌పల్లి , పెద్దేముల్ గ్రామానికి చెందిన యువకులు చిన్న మల్లేశం, సలీం, రహీం, ఎండీ ఫరీద్, సద్దాం, ప్రశాంత్‌తో పాటు పలువురు పార్టీలో చేరగా వారికి జిల్లా అధ్యక్షుడు యాదయ్య కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



కొడంగల్‌లో డివైడర్‌ను ఢీకొట్టిన లారీ (ఫైల్)

డివైడర్

కొడంగల్ పట్టణం రోజురోజుకూ విస్తరిస్తోంది. అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేశారు. అయితే ఆ డివైడర్లు వాహనదారులను భయపెట్టిస్తున్నాయి. ప్రమాదాలకు కారకాలుగా మారుతున్నాయి. డివెడర్లు ప్రారంభమయ్యే చోట సూచికబోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

- డివైడర్ల ఏర్పాటుతో ప్రమాదాలు
- కొడంగల్‌లో తరచూ ఏదో ఒక చోట ప్రమాదం
- కనిపించని సిగ్నల్స్, సూచిక బోర్డులు

కొడంగల్:

పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి తాండూరు మార్గం, మహబూబ్ నగర్, యాద్గిర్, పరిగి మార్గాల్లో నాలుగు దిక్కులా రోడ్డు మధ్యలో డివైడర్లు నిర్మించారు. అయితే నిర్మాణంలో ప్రమాణాలను పాటించలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ద్విచక్ర వాహనాల నుంచి భారీ వాహనాల వరకు డివైడర్లను ఢీకొడుతున్నాయి. ప్రాణ నష్టంతో పాటు ఆస్తి నష్టం జరుగుతోంది. పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగినా ఇప్పటివరకు అధికారులు చర్యలు చేపట్టలేదు. డివైడర్ల దగ్గర సిగ్నల్ ఏర్పాటు చేయడంలో జాప్యం చేస్తున్నారు. రేడియం స్టిక్కర్లు కూడా పెట్టించలేదు. రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించకుండా డివైడర్లు నిర్మించడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయనే మాట వినిపిస్తోంది. కొడంగల్-మహబూబ్‌నగర్, హైదరాబాద్-బీజాపూర్ అంతరాష్ట్ర రహదారుల్లో బస్టాండ్‌కు నాలుగు వైపులా నిర్మించిన డివైడర్ల దగ్గర హెచ్చరిక బోర్డులు లేవు. నాణ్యత పాటించకపోవడం వల్ల డివైడర్లు పగిలి పోతున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్ల నుంచి ఇప్పటివరకు 20కు పైగా ప్రమాదాలు జరిగాయి. ఎస్‌బీహెచ్ ఎదుట క్వాలీస్ వాహనం డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. బస్టాండ్ దగ్గర అంబేడ్కర్ కూడలిలో షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొట్టింది. హైదరాబాద్ నుంచి వస్తున్న లారీ పరిగి రోడ్డులో డివైడర్‌ను ఢీకొట్టింది. యాద్గిర్ రోడ్డులో పలు మార్లు లారీలు డివైడర్లను ఢీకొన్నాయి. సిగ్నల్స్ లేకపోవడంతో రాత్రిపూట ప్రయాణించేవారికి డివైడర్లు కనిపించడం లేదు. రాత్రివేళల్లో ప్రయాణించే వారికి ఎదురుగా మరో వాహనం వస్తే డివైడర్లు కనిపించవు. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.


సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి



డివైడర్ల దగ్గర సిగ్నల్స్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. రేడియం స్టిక్కర్లు అంటించాలి. హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

– శోభమ్మ, కొడంగల్

ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి



ప్రమాదం జరిగి ప్రాణాలు పోకముందే అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ఇప్పటివరకు పదుల సంఖ్యలో వాహనాలు ప్రమాదాల బారిన పడ్డాయి. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– మురహరి, కొడంగల్

ఒంటికాలిపై సెర్ప్ ఉద్యోగుల నిరసన



ఒంటికాలుపై నిలబడి నిరసన తెలుపుతున్న సెర్ప్ సిబ్బంది

వికారాబాద్ అర్బన్: ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సెర్ప్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సమ్మె బుధవారానికి 8వ రోజుకు చేరుకుంది. సెర్ప్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఒంటి కాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. తమకు హెఆర్ పాలసీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాని, ఆరోగ్య భద్రత, ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. సెర్ప్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా, సెర్ప్ ఉన్నతాధికారులు మాత్రం సహకరించడం లేదన్నారు. ఉన్నతాధికారులు తమ పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు.

కారు ఢీ కొని వ్యాన్ డ్రైవర్ దుర్మరణం

సాక్షి, హైదరాబాద్: కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన నేరేడ్‌మెట్ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్‌ఐ నాగరాజు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. వినాయక్‌నగర్ డివిజన్ కాకతీయ నగర్‌కు చెందిన ఆరోగ్యనాథన్(47) తన ఓమ్నీ వ్యాన్‌లో విద్యార్థులను కళాశాలకు చేరవేసేవాడు. బుధవారం ఓల్డ్ నేరేడ్‌మెట్ సమీపంలో రోడ్డు పక్కన వ్యాన్ నిలిపి టీ తాగుతుండగా టాటా వింగర్ వేగంగా వచ్చి వ్యాన్‌ను ఢీకొంది. దీంతో ఆరోగ్యనాథ్‌న్‌కు కారు డ్రైవర్‌కు మధ్య గొడవ జరిగింది. వ్యాన్ రిపేరు చేయించాలని ఆరోగ్యనాథన్ పట్టుబట్టడంతో కారు డ్రైవర్ అంగీకరించాడు. అయితే ఆ తరువాత అతను కారులో పరారయ్యేందుకు ప్రయత్నించగా ఆరోగ్యనాథన్ అతడిని అడ్డుకునే ప్రయత్నం చేయగా అతడు కారుతో ఢీ కొట్టి వెళ్లిపోయాడు. తీవ్ర గాయాలైన ఆరోగ్యనాథన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి లల్లీ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

- సీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్
- సెప్టెంబర్ 1న ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టాలి



ముజాహిద్‌పూర్‌లో పోస్టర్ విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

కుల్కచర్ల (పరిగి): సెప్టెంబర్ 1వ తేదీన పింఛన్ విద్రోహ దినం అని, ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ సామూహిక సెలవు పెట్టాలని సీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ పిలుపునిచ్చారు. నల్ల బ్యాడ్జిలు ధరించి వికారాబాద్‌లో సీపీఎస్ రద్దు కోసం చేపడుతున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కుల్కచర్ల మండలంలోని ముజాహిద్‌పూర్, కుల్కచర్ల, ఆదర్శ పాఠశాల, ఇప్పాయిపల్లి, బండెవలిగచర్ల పాఠశాలల్లో బుధవారం సామూహిక సెలవు దినంపై ప్రచారం చేశారు. ఉపాధ్యాయులతో ప్రధానోపాధ్యాయులకు సెలవు పత్రాలు ఇప్పించారు. అనంతరం సామూహిక సెలవు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీపీఎస్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత కరువైంది ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎస్‌లో ఉన్న ఉద్యోగస్తులు మరణిస్తే ఇప్పటివరకు వారికి డెత్ బెనిఫిట్స్ లేవన్నారు. ఉద్యోగుల కుటుంబాలు రోడ్డు పాలవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎష్ రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన ధర్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సెలవు పెట్టి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కుల్కచర్ల మండల విద్యాధికారి అబిబ్ హమ్మద్, ఉపాధ్యాయ సంఘం నాయకులు వెంకటయ్య, భాస్కర్, నర్సిములు, వీరేశలింగం, రమేశ్, గంగయ్య, సరిత, వేణు, భాగ్యమ్మ, మధు, రాజు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

దొంగల అరెస్టు.. నిందితుల్లో ఇద్దరు మైనర్లు

సాక్షి, హైదరాబాద్: ద్విచక్రవాహనదారుడిని బెది రించి దోపిడీకి పాల్పడిన కేసులో ఒకరిని అరెస్ట్ చేసిన పోలీసులు, ఇద్దరు మైనర్లను హోంకు తరలించారు. మల్కాజిగిరి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ యాదయ్య కథ నం ప్రకారం..నర్సింహారెడ్డినగర్‌కు చెం దిన సామెన్ ఎలక్ట్రీషియన్‌గా పని చేసేవాడు. అతని వద్ద ఇద్దరు మైనర్లు పనిచేస్తున్నారు. ఈ నెల 17న మౌలాలి ఫ్లెవోవర్ బ్రిడ్జి పై నాగారంకు చెందిన వృధ్వీరాజ్ అనే వ్యక్తి బైక్‌పై వెళుతుం డగా అతడిపై దాడి చేసి, రూ.12 వేల నగదు, బైక్ ఎత్తుకెళ్లారు. బుధవారం మల్కాజిగిరి పోలీసులు మీర్జాలగూడ వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి నగదు, వాహనాన్ని స్వాధీనం చేసుకొని సామెన్‌ను అరెస్ట్ చేసి, ఇద్దరు మైనర్లను జువైనల్‌హోంకు తరలించారు.

‘హారిక’ కుటుంబాన్ని ఆదుకుంటాం

- వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు
- బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



హారిక తమ్ముడుకి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే, డీఈఓ



మర్పల్లి ఎస్టీ ఆశ్రమంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

మర్పల్లి (వికారాబాద్):

హారిక కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు తెలిపారు. గతనెలలో మర్పల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. మర్పలిలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో బుధవారం బాలిక తమ్ముడు గంగారెడ్డికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం చెక్కును జిల్లా విద్యాధికారి దీపికతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్తూర్బా బాలికల పాఠశాలలో చదివే ప్రతి అమ్మాయి తమ పిల్లలుగా చూడాల్సిన బాధ్యత పాఠశాల సిబ్బందిదేనని గుర్తుచేశారు. హారిక లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందిరదన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్య బోధిస్తే విద్యార్థులు రాణిస్తారని తెలిపారు. పాఠశాల సిబ్బంది స్థానికంగా ఉండి సమయపాలన తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కొండల్‌రెడ్డి, ఎంపీపీ సుమిత్రమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు శోభారాణి, సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్‌గుప్తా, వైస్ ఎంపీపీ అంజయ్యగౌడ్, ఎంఈఓ విద్యాసాగర్, పాఠశాల ప్రత్యేకాధికారి ప్రభావతి, నాయకులు రామేశ్వర్, సురేశ్, యాదయ్య, అలీ తదితరులు ఉన్నారు.

ఎస్టీ ఆశ్రమ గురుకుల పాఠశాల తనిఖీ

మర్పల్లిలోని ఎస్టీ ఆశ్రమ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే సంజీవరావు తనిఖీ చేశారు. పాఠశాల స్టోర్‌రూంను పరిశీలించారు. కూరగాయలు నాణ్యమైనవి లేకపోవడంతో ప్రధానోపాధ్యాయుడు మల్లయ్యపై అసహనం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే జిల్లా అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులకు భోజనం నాణ్యంగా అందించాలని సూచించారు. పాఠశాలలో సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. వారం రోజుల్లో పనితీరు మార్చుకోవాలని పాఠశాల సిబ్బందికి స్పష్టం చేశారు.

ప్రోత్సహిస్తే చిచ్చరపిడుగులే

- చేయూతనిస్తే ప్రతిభ చాటుతామంటున్న విద్యార్థులు
- ఆట వస్తువులు కరువు
- నేర్పించేవారు లేరని ఆవేదన
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

దౌల్తాబాద్:

మొక్కుబడిగా క్రీడాపోటీలు నిర్వహించి గెలిచిన జట్లకు బహుమతులు ప్రదానం చేసి పేజీలు, పేజీలు ఉపన్యాసాలు ఇస్తారు మన ప్రజాప్రతినిధులు, అధికారులు. ఇక ఆ తర్వాత ఆటలు, పిల్లల గురించి పట్టించుకునే వారుండరు. పాఠశాలల్లో ఆడుకోవడానికి కనీసం వాలీబాల్ కూడా దిక్కుండదు. దీంతో వారు కోతికొమ్మొచ్చి, తొక్కుడు బిళ్ల, దాగుడు మూతలకే పరిమితమవుతున్నారు. ఎన్నికలు వస్తున్నాయంటే చాటు ప్రజాప్రతినిధులకు క్రీడాకారులకు కిట్లు ఇవ్వాలని గుర్తుకువస్తుంది. మూడు కిట్లు పడేసి మాయమవుతారు. ఎప్పుడైనా పాఠశాలలు గుర్తుకు వస్తే పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసి జారుకుంటారు. ఇలాగే ఉంటే రాష్ట్ర స్థాయిలో వేళ్ల మీద లెక్కించేందుకు కూడా క్రీడాకారులు మిగలేరేమో...?

రాణించే సామర్థ్యం, విజయానికి కావాల్సిన పట్టుదలదానికి తగిన కృషి ఉన్నప్పటికీ ప్రోత్సాహం లేకపోవడంతో గ్రామీణ క్రీడా ప్రతిభ కనుమరుగున పడుతోంది. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, తదితర క్రీడల్లో మండల పరిధిలోని పలు గ్రామాల్లో చాలా మంది క్రీడాకారులు చక్కగా రాణిస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేకపోవడంతో వారు మండల స్థాయిని దాటి ముందుకు సాగలేకపోతున్నారు. మండలంలోని దౌల్తాబాద్, గోకఫసల్వాద్, చల్లాపూర్ తదితర గ్రామాల్లోని పాఠశాలల పీడీ, పీఈటీలు క్రీడల్లో విద్యార్థులకు తగిన శిక్షణ ఇస్తున్నారు. మండల కేంద్రంలో ఏడాదికోసారి పైకా క్రీడలు నిర్వహిస్తున్నారు. వీరికి సరైన శిక్షణ ఇస్తే తప్పకుండా జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణిస్తారని పలువురు అప్పట్లో పైకా క్రీడా ముగింపు సభల్లో పేర్కొన్నారు. విద్యార్థులకు క్రీడల్లో మెలకువలు నేర్పిస్తున్నామని కానీ పాఠశాల స్థాయిలోనే క్రీడా నైపుణ్యాన్ని చాటుకుంటున్న విద్యార్థులు ఆపై స్థాయిలో పాల్గొనే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించాలి. మండలంలోని 20 గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 200 మంది వరకు క్రీడల్లో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు. వారిలోని నైపుణ్యాన్ని మెరుగు పర్చుకునేందుకు తగిన సౌకర్యాలు, ప్రోత్సాహం అందించాలి. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న క్రీడా మైదానాన్ని మినీ స్టేడియంగా మార్చాలని పలువురు పేర్కొంటున్నారు.


ఖోఖో ఆడుతున్న విద్యార్థులు


పైకా క్రీడల్లో కబడ్డీ ఆటలాడుతున్న విద్యార్థులు (ఫైల్)

ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో..



నాకు రన్నింగ్ అంటే చాలా ఇష్టం. అయితే గతేడాది జిల్లా స్థాయిలో నిర్వహించిన రన్నింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాను. ఇంకా ప్రోత్సహిస్తే జాతీయ స్థాయికి ఎంపికవుతానని నమ్మకం ఉంది. ఇక్కడి ఉపాధ్యాయుల కృషితోనే చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నా.

– ఎల్లప్ప, విద్యార్థి

క్రీడలూ ముఖ్యమే..



చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం. అయితే పాఠశాలల్లో క్రీడలకు అవసరమున్న వసతులు కల్పించాలి. గతేడాది జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఖోఖో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యా. అయితే సరైన ప్రోత్సాహం ఉంటే.. మరింత రాణించేందుకు ఆస్కారం ఉంటుంది.

– సునీత, విద్యార్థిని, చల్లాపూర్

క్రీడలంటే ఎంతో ఇష్టం..



మండల కేంద్రంలో మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలి. ఆసక్తి ఉన్న యువకులు విద్యార్థులకు మెళకువలను నేర్పించాలి. ప్రతిభ ఉన్న చాలా మంది ప్రోత్సహం లేక రాణించడంలేదు. అలాంటి వారు వెలుగులోకి వస్తే ఈ ప్రాంతానికి మంచి పేరు, ప్రఖ్యాతులు వస్తాయి.

– పులేందర్‌గౌడ్, విద్యార్థి జేఏసీ నాయకుడు

పరుచుకున్న పచ్చదనం

పట్టణంలోని బీసీ బాలుర వసతిగృహంలో పచ్చదనం పరుచుకున్నట్లుగా ఉంది. గత రెండేళ్లుగా హరిత హారం కార్యక్రమంలో భాగంగా వసతిగృహం చుట్టూ వార్డెన్, విద్యార్థులు మొక్కలు నాటారు. గతేడాది నాటిన మొక్కలు ఇప్పుడు పెరిగి పెద్దగవ్వడంతో వసతిగృహం పరిసరాలు ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి. వసతిగృహం చుట్టూ సుమారు 350 మొక్కలు నాటారు. నాటిన మొక్కలను కాపాడుకునేందుకు వార్డెన్ ఆనంద్‌తో పాటు ప్రతి విద్యార్థి మూడు మొక్కలను దత్తత తీసుకున్నారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరు పోసి రక్షిస్తున్నారు.

– వికారాబాద్ అర్బన్


బీసీ బాలుర వసతిగృహం వద్ద మొక్కలను సంరక్షిస్తున్న విద్యార్థులు


దత్తత తీసుకున్న మొక్కలకు నీరు పోస్తున్న వార్డెన్


వసతిగృహంలో పెరిగిన మొక్కలు



● జైబోలో ఎకో గణేశ్

నాచారం బాబానగర్‌లోని శ్రీసూర్య శుభకర విఘ్న వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఐస్‌క్రీమ్ స్టిక్స్ గణేశ్ అందర్నీ ఆకట్టుకుంటోంది. పర్యావరణహిత గణేశ్ ప్రతిమను రూపొందించాలనే సంకల్పంతో ఐస్‌క్రీమ్ స్టిక్స్ గణేశ్‌ను తయారు చేశామని అసోసియేషన్ ప్రతినిధి సూర్యప్రకాశ్ తెలిపారు. 14 అడుగుల ఎత్తు, 54 కిలోల బరువు, 12వేల స్టిక్స్, రూ.12వేల వ్యయంతో దీనిని ఏర్పాటు చేశామన్నారు.

– హైదరాబాద్

కిట్టు.. హిట్టు..!


వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:


ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.

> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.

> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

రాష్ట్ర వ్యాప్తంగా అమ్మఒడి.. కేసీఆర్ కిట్టుకు స్పందన





ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.

ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.

జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.
తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు

	పరీక్షలు చేయించుకున్న గర్భిణులు	మొత్తం ప్రసవాలు	అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు
ఆదిలాబాద్	1,582	1,121	1,010
కరీంనగర్	831	952	873
ఖమ్మం	1,489	1,251	1,193
మహబూబ్‌నగర్	3,031	2,251	1,909
మెదక్	1,564	817	769
నల్లగొండ	1,929	1,335	1237
నిజామాబాద్	4,365	1,990	1,800
రంగారెడ్డి	3,744	1,158	1,045
వరంగల్ అర్బన్	1,918	2,839	2,806

నాలుగు విడతలుగా నగదు..

గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్ఏ మాత్రలు, టీటీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.


- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీబీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు



జీఎస్టీలోకి మారలేదా ?

- నమోదైన వ్యాపారులు : 1,95,411
- ఇంకా మారాల్సింది: 5, 639
- అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
- చర్యలకు సిద్ధమంటున్న అధికారులు



వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.

2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

డివిజన్	మొత్తం డీలర్లు	ఐడీలు జారీ	జీఎస్‌టీగా మారిన డీలర్లు
అబిడ్స్	12,016	11,524	10,549
ఆదిలాబాద్	9,660	9,567	9,048
బేగంపేట	10,278	10,132	9,433
చార్మినార్	16,766	16,282	15,311
హైదరాబాద్ రూరల్	29,241	28,129	25,637
కరీంనగర్	15,704	15,402	14,363
నల్లగొండ	18,798	18,530	17,533
నిజామాబాద్	17,367	16,766	15,515
పంజగుట్ట	13,647	13,332	12,078
సరూర్‌నగర్	29,039	28,550	25,695
సికింద్రాబాద్	18,290	17,932	16,096
వరంగల్	27,761	26,782	24,153
మొత్తం	2,18,567	2,12,928	1,95,411

గనులు సీజ్ చేస్తే ఊరుకోం

- కార్మికులకు అండగా పోరాటం చేస్తాం
- కాంగ్రెస్ నాయకుడు మల్కుడ్ నరేశ్


విలేకరులతో మాట్లాడుతున్న మల్కుడ్ నరేశ్

బషీరాబాద్(తాండూరు): 'తాండూరు, బషీరాబాద్ మండలాల్లో విస్తరించి ఉన్న నాపరాతి గనుల్లో సుమారు 20వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. వారికి ఇక్కడి గనులే జీవనాధారం. ఇప్పుడు వాటికి అనుమతుల లేవని సీజ్ చేస్తే అందులో పనిచేసే వేల మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతారు.. వారిని ఎలా ఆదుకుంటారో ప్రభుత్వమే సమాధానం చెప్పాలి' అని తాండూరు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్కుడ్ నరేశ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఎక్మాయి, క్యాద్గీర, జీవన్గీ, కొర్విచెడ్, నవల్గా గనుల్లో పనిచేసే కార్మిక నాయకులు, గని సొసైటీల సభ్యులుతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'బషీరాబాద్ మండలంలో నైజాం కాలం నుంచి ఇక్కడ వడ్డెరులు, ఎస్సీ, ఎస్టీలు నాపరాతి గనుల్లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొందరు లీజులు తీసుకుని కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నారు. మరి కొందరు లీజుల కోసం దరఖాస్తు చేసుకున్నా అనుమతులు ఇవ్వడంలేదు. ఎస్సీ, ఎస్టీ, వడ్డెరులు సొసైటీలుగా ఏర్పడి ప్రభుత్వ అనుమతులతో గనుల్లో రాళ్లు కొట్టుకుంటుంటే ప్రభుత్వం దాడులు చేసి గనులన్నీ సీజ్ చేస్తే వాటి మీదనే ఆధారపడి పనిచేస్తున్న కార్మికులు పని దొరక్కా వలసలు వెళ్లే పరిస్థితి నెలకొంటుందన్నారు. ప్రభుత్వానికి పేదలంటే చిన్న చూపు చూస్తోందని, వారిని ఎదగకుండా అణచి వేస్తుందని నరేష్ ఆరోపించారు. ఓ పక్కా కాగ్నా నదిలో అర్ధరాత్రి ఇసుక మాఫియా దోచుకుంటుంటే వారిని వదిలి గనుల్లో రాళ్లు కొట్టుకొని జీవనం సాగించే వృత్తి కార్మికులపై ప్రభుత్వం ప్రతాపం చూపుతుందని మండిపడ్డారు. ఈ విషయంలో మంత్రి మహేందర్‌రెడ్డి జోక్యంచేసుకుని వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గనులకు అన్నీ అనుమతులు ఇచ్చి మళ్లీ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గని సొసైటీ కార్మికులు మాట్లాడుతు అధికారులు దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే లీజులు మంజూరు చేసి నవల్గా దగ్గర రాయల్టీ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రాజరత్నం, మాజీ ఎంపీటీసీ శివప్రసాద్, మునీందర్‌రెడ్డి, కాశప్ప, రాములు, మునీర్, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజ్


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజ్

వికారాబాద్ అర్బన్: రాబోయే రోజుల్లో అసెంబ్లీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ అన్నారు. పట్టణంలోని గుప్త గార్డెన్‌లో బుధవారం బీజేపీ పార్టీ పట్టణ కమిటీ సమావేశం పట్టణ అధ్యక్షుడు పోకల సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన శివరాజ్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని తెలిపారు. బీజేపీకి అండగా నిలవాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. ఇదే సమయంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు కింది స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలన్నారు. పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాన్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్యాట బాల్‌రెడ్డి, వికారాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి గిరీష్ కొఠారి, పాండు గౌడ్, నిరంజన్, అనీల్, శశాంక్, సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మూసీని సుందరంగా తీర్చిదిద్దుతాం

హైదరాబాద్:

చరిత్రలో నిలిచిపోయేలా మూసీని తీర్చిదిద్దుతామని రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని బుధవారం సైఫాబాద్‌లోని హైదరాబాద్ మెట్రో రైలు భవన్‌లో ప్రారంభించారు. అనంతరం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ.... పవిత్రమైన మూసీనది సీమాంధ్ర పాలకుల హయాంలో మురికికూపంగా మారిందన్నారు. దీనిని తిరిగి పవిత్ర నదిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మూసీ ప్రక్షాళన కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్‌సింగ్ రాథోడ్‌కు ఆయన అభినందనలు తెలిపారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్‌సింగ్ రాథోడ్ మాట్లాడుతూ... మూసీ సుందరీకరణతో చరిత్ర సష్టిస్తామన్నారు. టీఎస్ ఎంఐడీసీ చైర్మన్ పరియాద కష్ణమూర్తి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ముఠాగోపాల్, బిజేపీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, క్రీడాకారిణి సైనాజైస్వాల్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఉద్యోగం పాలమూరులో.. జీతం వికారాబాద్‌లో..



కొడంగల్: ఆర్‌అండ్‌బీ సబ్ డివిజన్‌కు చెందిన అధికారులు మహబూబ్‌నగర్ జిల్లాలో పని చేస్తున్నారు. జీతం మాత్రం వికారాబాద్ జిల్లాలో తీసుకుంటున్నారు. ఇది ఎంత వరకు సమంజసమని విద్యావంతులు ప్రశ్నిస్తున్నారు. జిల్లాల విభజన సందర్భంగా కొడంగల్‌ను రెండు ముక్కలు చేయడం వల్ల ఇక్కడ ఉన్న ఆర్‌అండ్‌బీ డివిజన్ కార్యాలయాన్ని నారాయణపేటకు అటాచ్ చేశారు. దీంతో ఈ ప్రాంతంలో ఉన్న అధికారులు మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లారు. జిల్లాల విభజన జరిగి 10 నెలలు దాటినా కొడంగల్ ఆర్‌అండ్‌బీ సబ్ డివిజన్ పరిధిలోని డిప్యూటీ ఈఈ సర్దార్‌సింగ్‌తో పాటు కొడంగల్, కోస్గి, మద్దూరు ఏఈలు కొడంగల్ ఎస్టీఓలో జీతాలు తీసుకుంటున్నారు. వికారాబాద్ జిల్లాలో పనిచేయని అధికారులకు కొడంగలో జీతాలు ఇవ్వడం ఏంటని ప్రభుత్వ తీరుపై విమర్శలు వస్తున్నాయి. కొడంగల్‌లో జీతాలు ఇవ్వాల్సి వస్తే సదరు అధికారులను వికారాబాద్‌కు బదిలీ చేయాలని కోరుతున్నారు. అలా కాని పక్షంలో కొడంగల్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని యథావిధిగా ఉంచాలంటున్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

సాక్షి, హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని హెచ్‌ఎండీఏ కమిషనర్ చిరంజీవులు పేర్కొన్నారు. వినాయకచవితి సందర్భంగా బుధవారం సిబ్బందికి మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. తార్నాకలోని హెచ్‌ఎండీఏ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి అరుణ కుమారి, మెంబర్ ఎస్టేట్స్ రాజేశం పాల్గొన్నారు.


మట్టి ప్రతిమ అందజేస్తున్న దృశ్యం

తెగిపడిన చేయిని అతికించిన వైద్యులు

బీహార్ కార్మికుడికి యశోద ఆస్పత్రిలో చికిత్స



సాక్షి, హైదరాబాద్: ప్రమాదవశాత్తు తెగిపడిన చేయిని యశోద ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా అతికించారు. బీహార్‌కు చెందిన అఖిలేష్‌కుమార్(18) నల్లగొండ జిల్లా చౌటుప్పల్‌లోని ఓ ప్రైవేటు రబ్బర్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఆగస్టు మూడో తేదీన ప్రమాదవశాత్తు ఆయన ఎడమ చేయి మణికట్టు వరకు తెగిపడింది. చికిత్స కోసం బాధితుడితో పాటు తెగిపడిపోయిన చేయిని వెంటనే ఐస్‌బాక్స్‌లో భద్రపరిచి ఆస్పత్రికి తీసుకొచ్చారు. డాక్టర్ శశికాంత్, డాక్టర్ దేవేందర్‌సింగ్, డాక్టర్ సునీల్, డాక్టర్ శశికిరణ్, డాక్టర్ చంద్రశేఖర్‌ల నేతృత్వంలోని వైద్య బృందం సుమారు పది గంటల పాటు శ్రమించి తెగిపడిన చేయి సహా వేళ్లను విజయవంతంగా అతికించారు. చికిత్స జరిగిన 48 గంటల్లోనే రోగి చేతి వేళ్లను కదలించిన ట్లు డాక్టర్ శశికాంత్ తెలిపారు. ప్రస్తుతం ఆయన కోలుకోవడంతో బుధవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.

గ్రూప్-2 అవకతవకలపై విచారణ జరపాలి


నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్–2 పరీక్షలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, శాసనసభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. గ్రూప్–2 పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాంపల్లిలోని ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ఎదుట బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఇటీవల ఏపీలో గ్రూప్–2 పరీక్ష నిర్వహించిన పలు కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారుల అక్రమాలపై తర్వలో రాష్ట్రపతి, ప్రధానమంత్రికి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. శాంతియుతంగా ధర్నాకు వస్తున్న నిరుద్యోగులను అరెస్టుచేయడమేంటని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అంతకుముందు ఏపీపీఎసీసీ కార్యాలయం ముట్టడికి వస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులను, నిరుద్యోగులను అరెస్ట్ చేసి బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీసీ సంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నిరుద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది పరిషత్ సిల్వర్ జూబ్లీ పోస్టర్ విడుదల

వికారాబాద్ అర్బన్:

న్యాయవాదుల్లో జాతీయ భావాలను పెంచేందుకు న్యాయవాది పరిషత్ కృషి చేస్తున్నదని న్యాయవాది పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు న్యాయవాది యాదవరెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ కోర్టు ఆవరణలో న్యాయవాది పరిషత్ సిల్వర్ జుబ్లీ వేడుకల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఆర్‌ఎస్‌ఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్న అఖిల భారతీయ అధివక్త పరిషత్‌ను తెలుగు రాష్ట్రాల్లో న్యాయవాది పరిషత్‌గా పిలుస్తారని తెలిపారు. న్యాయవాద పరిషత్ సిల్వర్ జుబ్లీ వేడుకలు గత నెలలో దేశ రాజధానిలో ప్రారంభమైనట్లు తెలిపారు. ముగింపు వేడుకలను సెప్టెంబర్ 10వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సిల్వర్ జుబ్లీ ముగింపు కార్యక్రమానికి దేశంలోని ఆయా రాష్ట్రాలకు చెందిన ఆరు వేలకు పైగా న్యాయవాదులు పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు లవకుమార్, మాదవరెడ్డి, జనార్దన్ రెడ్డి, రమేష్ గౌడ్, జయలతరెడ్డి, రాముగౌడ్, రమేష్ ముదిరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న న్యాయవాదులు

చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలి


అచ్యుతరావు

సాక్షి,హైదరాబాద్: నగరంలో డెంగీ, మలేరియా, విషజ్వరాల బారిన పడిన పిల్లలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బాలల హక్కుల సంఘం తెలిపింది. ఆ సంఘం ఉమ్మడి రాష్ట్రాల గౌరవ అధ్యక్షుడు అచ్యుతరావు మాట్లాడుతూ.. డెంగీ, మలేరియా జ్వరంతో పాటు కొందరు చిన్నారులు స్వైన్‌ఫ్లూ లక్షణాలతో బాధపడుతున్నారన్నారు. ఒక్క ఫీవర్ ఆసుపత్రికే ప్రతి రోజూ దాదాపు 2 వేల మంది పిల్లల విషజ్వరాలతో చేరుతున్నారన్నారు. గాంధీ, ఉస్మానియా, నిలోఫర్ ఆసుపత్రుల్లో సైతం వందల సంఖ్యలో జ్వరపీడితులు అడ్మిట్ అవుతున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వీరికి వైద్యం చేయించుకొనే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి వారిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పోలీస్ జాబ్‌మేళాకు అనూహ్య స్పందన


మేళాను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్లు రమేష్, మట్టయ్య

సాక్షి,హైదరాబాద్: చేయూత కార్యక్రమంలో భాగంగా ఉత్తర మండలం పోలీసులు మార్కెట్, మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించింది. విశ్వకర్మ సంఘం హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ మేళాలకు సుమారు 300 మంది నిరుద్యోగులు హాజరుకాగా, సుమారు 10 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు వారిని ఇంటర్వ్యూలు చేశారు. మేళాలో ఉద్యోగం రాని వారు నిరాశ పడొద్దని, వారికి వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టెక్ మహేంద్ర ఫౌండేషన్ సిద్ధంగా ఉందని మార్కెట్, మహంకాళి ఇన్‌స్పెక్టర్లు మట్టయ్య, రమేష్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు వేణుగోపాల్, నరసింహనాయక్, టెక్ మహేంద్ర ఫౌండేషన్ ప్రతినిధి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో రోగులకు చుక్కలు

- ఓపీ వద్దే గంటలతరబడి నిరీక్షణ
- వైద్యం చేయించుకోకుండానే ఇంటిముఖం...
- అదనపు కౌంటర్లు ఏర్పాటు చేస్తేనే సమస్యకు పరిష్కారం


నిమ్స్‌లో బారులు తీరిన రోగులు

సాక్షి,హైదరాబాద్: నిమ్స్‌లో పూర్తిస్థాయిలో సి డాట్ విధానం అమలు చేయడంతో బుధవారం రోగులకు చుక్కలు కనిపించాయి. ఉదయం ఓపీకి వచ్చిన రోగులు సుమారు కిలోమీటరు మేర బారులుతీరి కన్పించారు. దీంతో కార్డు తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆలస్యంగా ఓపీ కార్డు తీసుకోవడంతో అప్పటికే డాక్టర్లు వెళ్లిపోగా పలువురు రోగులు వైద్యులకు చూపించుకోకుండానే వెళ్లిపోయారు. కొన్ని రోజులుగా...కొన్ని కంప్యూటర్లలో కొన్ని విభాగాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన సీ డాట్ విధానం బుధవారం నుంచి పూర్తిస్థాయిలో అమలు చేశారు. గతంలో ఓపీ కార్డు తీసుకునేందుకు కేవలం పేషెంట్ పేరు, వయసు, ఏ విభాగమో చెబితే సరిపోయేది. ప్రస్తుతం సీడాట్ విధానంలో ఆధార్ నెంబర్, తండ్రి పేరు, ఫోన్ నెంబర్, ఏం సమస్య, డాక్టర్ పేరు, పేషెంట్ పేరు, వయస్సు, జెండర్, ఫుల్ అడ్రస్ ఇలా 10 నుంచి 15 కాలమ్స్ నింపాల్సి ఉంది. దీంతో ఒక్కో కార్డుకు 10 నిమిషాల సమయం పడుతుండటంతో రోగులు బారులు తీరుతున్నారు. సీ డాట్ విధానం త్వరలో దేశం మొత్తం రాబోతున్న నేపథ్యంలో రోగులకు మేలు చేకూరినప్పటికీ నిమ్స్ ఉన్నతాధికారులు అందుకు తగ్గ కౌంటర్లు ఏర్పాటు చేయకపోవడంతో రోగులకు తిప్పలు తప్పలేదు. కంప్యూటర్లను కూడా అందుకు తగ్గట్టు అప్‌డేట్ చేయాల్సి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

లెక్క పక్కాగా ఉండాలి

- ప్రతీ మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలి
- డీఆర్‌డీఏ పీడీ జాన్సన్ ఆదేశం
- కొడంగల్‌లో ఉపాధి సిబ్బంది, అధికారులతో సమీక్ష


సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఆర్‌డీఓ జాన్సన్


సమీక్షకు హాజరైన సిబ్బంది

కొడంగల్ రూరల్: నాటిన ప్రతి మొక్కకూ తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేయాలని డీఆర్‌డీఏ పీడీ జాన్సన్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో.. కొడంగల్, బొంరాస్‌పేట మండలాల ఉపాధి సిబ్బంది, అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో పూర్తిస్థాయిలో వివరాలు అందడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జిల్లాలో 32 లక్షల మొక్కలు నాటగా కేవలం 10 లక్షల మొక్కల వివరాలు మాత్రమే ట్యాగింగ్ చేశారన్నారు. నాటిన ప్రతి మొక్కకూ లబ్ధిదారులకు డబ్బులు అందేలా చూడాలని తెలిపారు. హరితహారంలో భాగంగా కొడంగల్‌లో 2లక్షల 13వేల వేల మొక్కలను నాటగా.. కేవలం 26వేల మొక్కలకు మాత్రమే బిల్లులు చేశారని, మిగతావాటి బిల్లులు ఎందుకు చేయలేదని ఏపీఓ లింగయ్యపై ఆగ్రహం వ్యక్తంచేశారు. లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో మొక్కలు నాటేందుకు ఆసక్తి చూపడంలేదని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి క్షేత్ర స్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. దీంతో సులువుగా లక్ష్యం చేరవచ్చని స్పష్టంచేశారు. కొడంగల్ మండలం అంగడిరాయిచూర్‌లో 13 వేల మొక్కలు నాటగా ఒక్క మొక్కకు కూడా బిల్లు ఎందుకు చేయలేదని సిబ్బందిని ప్రశ్నించారు. వారం రోజుల్లోగా ప్రతీ మొక్కకూ జియో ట్యాగింగ్‌తోపాటు నాటిన మొక్కకు బిల్లులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఉపాధి సిబ్బంది పీడీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరబ్రహ్మాచారి, తహసీల్దార్ వెంకటేశ్, బొంరాస్‌పేట ఎంపీడీఓ హరినందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్‌టీఎస్‌ఏ ఆధ్వర్యంలో 'డిమాండ్స్ డే'


లాలాగూడ క్యారేజ్ వర్క్‌షాప్ వద్ద డిమాండ్స్ డే నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది

సాక్షి,హైదరాబాద్: ఆలిండియా డిమాండ్స్ డే సందర్భంగా ఇండియన్ రైల్వేస్ టెక్నికల్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ (ఐఆర్‌టీఎస్‌ఏ) ఆధ్వర్యంలో లాలాగూడ క్యారేజ్ వర్క్‌షాప్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఆర్‌టీఎస్‌ఏ జోనల్ సెక్రటరీ ఎన్‌వీ రమణమూర్తి మాట్లాడుతూ.. రైల్వేలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. అటువంటి ఇంజినీర్ల డిమాండ్లు తీర్చడం ప్రభుత్వ కర్తవ్యమన్నారు. ఈ సందర్భంగా పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయడం, టాక్స్ మినహాయింపు వంటి అనేక డిమాండ్లను ఆమోదించాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. క్యారేజ్ వర్క్‌షాప్‌లోని ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రూ.5 కోట్లతో బొటానికల్ గార్డెన్ అభివృద్ధి

సాక్షి,హైదరాబాద్: బొటానికల్ గార్డెన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి చెప్పారు. కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్‌లో సంస్థ ఎండీ చందన్‌మిత్రతో కలిసి ఆయన బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మరిన్ని నిధులతో అత్యాధునిక వసతులు కల్పిస్తామన్నారు. బర్డ్ పార్క్‌లో సెప్టెంబర్ 9న సైకిల్‌ట్రాక్‌ను ఐటీ మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 110 ఎకరాల విస్తీర్ణంలోని గార్డెన్‌ను పచ్చని పార్క్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఎండీ చందన్‌మిత్ర మాట్లాడుతూ.. రూ.2 కోట్ల పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచామని, పూర్తిస్థాయిలో అభివృద్ధికి రూ.5 కోట్లు అవసరమవుతాయన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ ద్వారానే దీనిని అభివృద్ధి చేస్తామని, ఆదాయ వనరులు సమకూర్చుకుంటామని వివరించారు. దృశ్య శ్రవణ కేంద్రం, నక్షత్ర వనం, నవగ్రహ వనం, రాశి వనం, పంచవటి వనం, అటవీ ఉత్పత్తుల విక్రయ కేంద్రం, ధ్యాన కేంద్రం, జిమ్, పిల్లలు ఆడుకునేందుకు క్రీడా పరికరాలు ఏర్పాటు చేస్తామన్నారు. చెరువు సుందరీకరణ పనులు చేపట్టి బోటింగ్‌కు అవకాశం కల్పిస్తామన్నారు. గార్డెన్ అసిస్టెంట్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, ఓఎస్‌డీలు ఉన్నారు.

వజ్ర బస్సుల్లో టికెట్ సదుపాయం

సాక్షి,హైదరాబాద్: నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వరంగల్, నిజామాబాద్‌లకు రాకపోకలు సాగించే వజ్ర మినీ ఏసీ బస్సుల్లో ఆన్‌లైన్ రిజర్వేషన్‌తో పాటు తాజాగా టికెట్ సదుపాయాన్ని కూడా ప్రవేశపెట్టారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరే ప్రయాణికులు బస్సెక్కిన తర్వాత డ్రైవ ర్ వద్ద టికెట్ తీసుకోవచ్చు. డ్రైవర్‌లు తమ వద్ద ఉండే ట్యాబ్‌ల ద్వారా టికెట్‌లు ఇస్తా రు. వరంగల్‌కు వెళ్లే బస్సులు సరూర్‌నగర్, గడ్డి అన్నారం, దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, మోహన్‌నగర్, నాగోల్, ఉప్పల్ మీదుగా రాకపోకలు సాగిస్తుండగా, నిజామాబాద్ బస్సులు దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట, చాదర్‌ఘాట్, అబిడ్స్, అశోక్‌నగర్, కవాడిగూడ, బోయిన్‌పల్లి, సుచిత్ర మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి. వరంగల్‌కు టికెట్ ధర రూ.298. నిజామాబాద్ టికెట్ ధర రూ.347లు.

పెసళ్ల కొనుగోళ్లు ప్రారంభం


మార్కెట్‌లో పెసళ్లను పరిశీలిస్తున్న వ్యాపారులు


తాండూరు మార్కెట్ యార్డులో పెసళ్లు

తాండూరు: తాండూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో పెసళ్ల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలోని పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, తాండూరు మండలాల నుంచి రైతులు పంట ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెట్ యార్డుకు తరలిస్తున్నారు. వారం రోజులుగా యార్డులో కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు రైతుల నుంచి పెసళ్లను కొనుగోలు చేస్తున్నారు. బుధవారం జరిగిన బీట్లలో వివిధ గ్రామాల రైతుల నుంచి 830 క్వింటాళ్ల పెసళ్లను కమీషన్ ఏజెంట్లు కొనుగోలు చేశారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.5,225 ఉండగా.. గరిష్టంగా రూ.5475, కనిష్టంగా రూ.4051 వేలు, సగటు(మోడల్) రూ.5151 ధర పలికింది. ఇటీవల వరుసగా సెలవులు, అమావాస్య, రావడంతో కొనుగోళ్లు జరగలేదు. దీంతో యార్డులో 830 క్వింటాళ్ల పెసళ్లను కమీషన్ ఏజెంట్లు కొనుగోలు చేశారు. యార్డులో సగటు ధర చొప్పున దాదాపు రూ.45.4 లక్షల పెసళ్ల కొనుగోళ్లు జరిగాయని అధికారులు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంట దిగుబడులు తగ్గాయి. దీంతో పెసళ్లకు ప్రస్తుతం యార్డులో మద్దతు ధర కన్నా అధిక ధర పలుకుతున్నదని మార్కెట్ కమిటీ వర్గాలు చెబుతున్నాయి. రానురాను ధర పెరిగే అవకాశం లేకపోలేదని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

వెండితెర



జయ జానకీ నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30
నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00



బస్టాండులోకి వెళ్లని బస్సు

ధారూరు: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లోకి వెళ్లాల్సిన బస్సు రోడ్డుపైనే నిలిపారు. దీంతో బస్టాండులో వేచిచూస్తున్న ప్రయాణికులు రోడ్డుపైకి వచ్చి బస్సు ఎక్కేందుకు ప్రయాసలు పడ్డారు. హైదరాబాద్ నుంచి తాండూరుకు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సు బుధవారం బస్టాండులోకి వెళ్లకుండా రోడ్డుపైనే నిలిపారు.

మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ

- వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, సీఐ వెంకట్రామయ్య
- మట్టి వినాయకుల ప్రాముఖ్యంపై అవగాహన సదస్సు
- విద్యార్థులకు మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ



మట్టి గణేశ్ ప్రతిమను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, సీఐ



రాంమందిరంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న రిటైర్డు ఎంఈఓ

అనంతగిరి: మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడుదామని వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. వికారాబాద్‌లోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవీ సేవాదల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయకుల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టి వినాయకులను వినియోగిస్తే నీటి కాలుష్యం తగ్గుతుందన్నారు. అనంతరం సీఐ వెంకట్రామయ్య మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమల్ని పూజించాలని సూచించారు. అందరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలని చెప్పారు. ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ వినాయకులతో నీరు కలుషితమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు రాంచంద్రయ్య, సలహాదారులు జయదేవ్, సతీశ్, నాయకులు లక్ష్మణ్, దోమ శ్రీకాంత్, బుస్స శ్రీకాంత్, రాఘవ, రాకేశ్, సందీప్, రవితేజ, అనిల్‌కుమార్, వెంకట్, రవితేజ, ప్రవీణ్, అరవింద్ పాల్గొన్నారు.



అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థులు

మట్టి వినాయకుల పంపిణీ

వికారాబాద్‌లోని రామమందిరంలో శ్రీరామ సేవా సమితి ప్రతినిధులు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ గోవర్దన్‌రెడ్డి, ప్రతినిధులు కృష్ణ పంతులు, పాండు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు వికారాబాద్‌లో హిందూ ఉత్సవ సమితి సమావేశం

అనంతగిరి: వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం రాత్రి 7.30 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు హిందూ ఉత్సవ సమితి వికారాబాద్ కన్వీనర్ కృష్ణ పంతులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే సంజీవరావు, మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ హాజరవుతారని వివరించారు. సమావేశానికి వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మండపాల నిర్వాహకులు హాజరుకావాలని కోరారు.

బాధితులకు సీఎం సహాయనిధి అందజేత



సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరావు

మర్పల్లి: ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే సంజీవరావు తెలిపారు. మండల పరిధిలోని బూచన్‌పల్లి గ్రామానికి చెందిన శివాణి అనారోగ్యానికి గురవడంతో సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు చేయించుకుంది. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న కార్డు వర్తించకపోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధి బాలిక తండ్రి అంజిరెడ్డి దరఖాస్తు చేసుకున్నాడు. మంజూరైన రూ.6 వేల చెక్కును మర్పల్లిలో బుధవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

మట్టి వినాయకులనే పూజిద్దాం

కుల్కచర్ల: అందరం మట్టి వినాయకులనే పూజిద్దామని, పర్యావరణాన్ని కాపాడుదామని మండల కేంద్రంలోని విద్యార్థినులు నడుంకట్టారు. బుధవారం చెరువులోని మట్టిని తీసుకవచ్చి బాలికల పాఠశాలలో వినాయకులను తయారు చేశారు. మట్టి వినాయకులనే పూజించాంలని తీర్మానం చేశారు. వినాయక ప్రతిమలను విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులు తయారు చేశారు.

సీపీఎస్ ఉద్యోగుల పాలిట శాపం

బంట్వారం: సీపీఎస్ రద్దు కోరుతూ చేపడుతున్న సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవును ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘా నాయకులు పిలుపునిచ్చార. బంట్వారంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట బుధవారం పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ఈఏ నాయకులు సుదర్శన్ మాట్లాడుతూ.. సీపీఎస్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు భరోసా లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1వ తేదీన సామూహికంగా సెలవు పెట్టాలని, వికారాబాద్‌లో ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్వర్, వెంకటయ్య, కుమార్, బందయ్య, రమేశ్, విజయ్‌కుమార్, యాదగిరి, యాదయ్య, అలవేలు, వెంకటలక్ష్మీ, కవిత, రాధిక, మస్రత్, గౌషియ, ప్రసాద్, విజయ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

దోమ: మండల పరిధిలోని దిర్సంపల్లి ఐలాబాద్ తండాలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆరుగురు విద్యార్థులకు వివిధ లోపాలు ఉండడంతో మెరుగైన చికిత్స కోసం రెఫర్ చేశారు. అనంతరం వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.



విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సురేశ్

ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేసుకోవాలి



కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతకు కేసీఆర్ కిట్ అందిస్తున్న వైద్యులు మురళీకృష్ణ

కుల్కచర్ల: గర్భిణులు తప్పని సరిగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మురళీ కృష్ణ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన ఎర్రగోవింద్ తండాకు చెందిన సుశీలకు కేసీఆర్ కిట్టు అందించారు. ప్రభుత్వ అసుపత్రులలో ప్రసవం చేయించుకున్నవారికి 12 వేల రూపాయలతో పాటు కేసీఆర్ కిట్టు పంపిణీ చేస్తున్నామన్నారు. గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సాక్షి
వికారాబాద్ | గురువారం |
ఆగస్టు | 24 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ GATE/GPAT/AP PGECET Admissions 2017-18 at APSCHE
→ NABARD: Officer in Grade A & B Online Exam (Main) Call Letter
→ 139 Trade & Technician Apprentices at ISRO Propulsion Complex

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం – 50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమీనియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ప్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ప్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

వికారాబాద్ | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి

What is the profession of W?



K.M. Jaya Rao

Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?

IBPS RRB Special Reasoning

1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.

Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 δ 2) δ24688 δ
3) δ26488 δ 4) δ28648 δ
5) δ26848 δ

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question

2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.

3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.

4) If the data in both the statements I and II together are not sufficient to answer the question

5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' defintelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.

25) 4; V>W≥X > Z. Hence, V > Z

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగు తుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



పండుగలకు ఏర్పాట్లు చేయండి

- పర్వదినాలు ప్రశాంతంగా ముగిసేలా చూడండి
- శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ దివ్య
- గణేష్ వేడుకలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచన
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం

సాక్షి, వికారాబాద్:

ఈనెలలో జరుగనున్న వినాయక చవితి, వచ్చేనెలలో జరుపుకోనున్న బక్రీద్ పండుగలు ప్రశాంతంగా ముగిసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దివ్యదేవరాజన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని తెలిపారు. పర్వదినాలను సోదరభావంతో జరుపుకొనేలా ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలన్నారు. ఇతర జంతువులను వధించేందుకుగాను ముందస్తుగానే సంబంధిత అధికారుల వద్ద ధ్రువీకరణ పత్రాన్ని పొందాలని సూచించారు. వినాయక మండపాలకు విద్యుత్ కనెక్షన్ కోసం రూ.500 చెల్లిస్తే ఆ శాఖ సిబ్బంది సరఫరా ఇస్తారని చెప్పారు. మండపాల వద్ద, నిమజ్జన సమయాల్లో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సరఫరాకు గాను వైర్లకు కొక్కేలు వేస్తే షార్ట్‌సర్క్యూట్ జరిగే ప్రమాదముందని, ఈ విషయంలో అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మండపాల వద్ద అగ్నిప్రమాదాలు జరగకుండా, ఒకవేళ ఏదైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే ఆర్పివేయడానికి అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని తెలిపారు. పండుగల సమయంలో విద్యుత్ నిరంతర సరఫరా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లంబోదర విగ్రహాల నిమజ్జనానికి తీసుకెళ్లే సమయంలో కేబుల్‌వైర్లు, విద్యుత్‌వైర్లు తగలకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నిమజ్జనానికి ఉపయోగించే చెరువులను ముందస్తుగానే గుర్తించాలని, అందులో ఉన్న చేపపిల్లలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు, బారికేడ్లు, సానిటేషన్ పనులకు సంబంధించి ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. ఆగస్టు 29న తాండూరులో, సెప్టెంబరు 4న వికారాబాద్, పరిగి, కొడంగల్‌లలో భారీ స్థాయిలో నిమజ్జనం జరుగుతుందనే సమాచారం ఉందన్నారు. ఈ రోజుల్లో మద్యం దుకాణాలు మూసిఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేయాలని పోలీసులను ఆదేశించారు. నిమజ్జనానికి వెళ్లే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. నిమజ్జనానికి అవసరమైన క్రేన్‌లతో పాటు వైద్యసిబ్బంది అందుబాటులోఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ అన్నపూర్ణ, డీపీఓ మాజిద్, పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి సుబ్బారావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, ఆర్‌అండ్‌బీ ఈఈ బీకే.ప్రతాప్, ఆర్డీఓ విశ్వనాథం, డీఎస్పీ స్వామి, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ చిన్న అప్పలనాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్యదేవరాజన్, ఎస్పీ అన్నపూర్ణ

ఇసుక కోసం ప్రతిపాదనలివ్వండి..

వికారాబాద్ అర్బన్: ప్రభుత్వం ద్వారా చేపట్టే నిర్మాణాలకు అవసరమైన ఇసుకను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ దివ్య తెలిపారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం వివిధ శాఖల ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనల మేరకు నిర్మాణాలకు అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు వీలుగా తమ శాఖల ద్వారా ఎంత ఇసుక అవసరమో.. సంబంధి తహసీల్దార్లకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఇసుక సరఫరాకు గనుల శాఖ ఏడీ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని చెప్పారు. ఇసుక కొరతతో అభివృద్ధి పనులు నిలిచిపోకుండా చూడాలని ఆదేశించారు. పీఆర్ ఈఈ మనోహర్‌రావు, ఆర్‌అండ్‌బీ ఈఈ ప్రతాప్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ ఈఈలు పాల్గొన్నారు.


అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

క్రీడలతో మానసికోల్లాసం

- టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు హరీశ్వర్‌రెడ్డి
- దిర్సంపల్లిలో జోనల్ స్థాయి పాఠశాల క్రీడాపోటీలు
- ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక


టోర్నీలో తలపడుతున్న క్రీడాకారులు

దోమ(పరిగి): శరీర దారుఢ్యం, మానసికోల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొప్పుల హరీశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దిర్సంపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం జోనల్ స్థాయి బాలబాలికల ఖోఖో టోర్నమెంట్ నిర్వహించారు. పరిగి తాలూకాలోని వివిధ స్కూళ్లకు చెందిన 48 టీంలు ఇందులో పాల్గొన్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో పరిచయాలు పెరుగుతాయని తెలిపారు. క్రీడాకారుల మధ్య స్నేహభావం ఏర్పడుతుందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సరోజ, సర్పంచ్ రాంచంద్రమ్మ, వైస్ ఎంపీపీ కవిత, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యుజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ జాబ్‌మేళాకు అనూహ్య స్పందన

సాక్షి, హైదరాబాద్: చేయూత కార్యక్రమంలో భాగంగా ఉత్తర మండలం పోలీసులు మార్కెట్, మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించింది. విశ్వకర్మ సంఘం హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ మేళాలకు సుమారు 300 మంది నిరుద్యోగులు హాజరుకాగా, సుమారు 10 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు వారిని ఇంటర్వ్యూలు చేశారు. మేళాలో ఉద్యోగం రాని వారు నిరాశ పడొద్దని, వారికి వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టెక్ మహేంద్ర ఫౌండేషన్ సిద్ధంగా ఉందని మార్కెట్, మహంకాళి ఇన్‌స్పెక్టర్లు మట్టయ్య, రమేష్ తెలిపారు. ఎస్సైలు వేణుగోపాల్, నరసింహనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమానికి అలుపెరుగని పోరు

- టి.ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 1104 రాష్ట్ర అధ్యక్షుడు పద్మారెడ్డి
- వికారాబాద్‌లో విద్యుత్ కార్మిక సంఘం ఎన్నికల ప్రచారం
- భారీ మెజార్టీతో గెలుపొందుతామని ధీమా

అనంతగిరి(వికారాబాద్):

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం 70 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తోందని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 1104 రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.పద్మారెడ్డి అన్నారు. విద్యుత్ కార్మికుల ఎన్నికల్లో భాగంగా.. వికారాబాద్‌లోని ట్రాన్స్‌కో కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏ రాజకీయ పార్టీకి అనుబంధం లేకుండా, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కార్మికులతో ఎన్నుకోబడిన నాయకత్వంలో స్వతంత్రంగా నడపబడుతున్న యూనియన్ 1104 అని తెలిపారు. 67 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు నిర్వహించి, మెరుగైన వేతనాలతో పాటు వేలాది మంది ఎన్ఎంఆర్, క్యాజువల్ లేబర్, ఎక్స్ క్యాజువల్ లేబర్, విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్, కాంట్రాక్టు కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించిన యూనియన్ తమదని తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిపై నియమింపబడిన ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయడంలో తమ సంఘం కీలకపాత్ర పోషించిందని స్పష్టంచేశారు. రాష్ట్రంలో మొత్తం 17.119 మంద ఓటర్లు ఉన్నారని, వికారాబాద్‌లో 160 ఓట్లు ఉన్నాయని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తున్న తమ యూనియన్ రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొన్ని సంఘాలు ఓటమి భయంతో ఎన్నికలను వాయిదా వేయించాయన్నారు. ఈ విషయంలో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఎన్నికలను వచ్చే నెల 8, 9 తేదీల్లో జరిగేలా చూశామని తెలిపారు. ప్రతి సమస్యను మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లి ఎన్నో విజయాలు సాధించామన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అవలంబించాలని అందుకు తాము పూర్తిగా మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. కొత్తగా రెగ్యలరైజ్ అయిన ఉద్యోగులు ఎలాంటి అపోహలు వద్దని ఎల్లవేళలా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు, డిస్కం అధ్యక్షుడు వేణు, అడ్వయిజర్ జనార్దన్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కార్యదర్శి కిష్టయ్య, రిజినల్ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, వర్కింగ్ అధ్యక్షుడు నీలకంఠరావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్, పలువురు విద్యుత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పద్మారెడ్డి

ఆర్టీసీ సిబ్బందికి అవార్డులు


అవార్డులు అందుకుంటున్న పరిగి డిపో ఉద్యోగులు

పరిగి: అధిక మైలేజీ సాధనకు కృషి చేసిన పరిగి డిపోకు చెందిన పలువురు ఆర్టీసీ సిబ్బంది అవార్డులు అందుకున్నారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌ల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. పరిగి గ్యారేజీలో విధులు నిర్వహిస్తున్న కుత్బుద్దీన్, ఈసా, నజీర్ అవార్డులు అందుకున్నారు.

నేడు తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు

దౌల్తాబాద్(కొడంగల్): మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం అండర్-14, అండర్- 17 విద్యార్థులకు తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు పీడీ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎం వీరయ్య తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు.

హలో సాక్షి..
కొడంగల్: 83411 80656
కొడంగల్ రూరల్: 949401 6488
బొంరాస్‌పేట: 9491498147
దౌల్తాబాద్: 97056 20780
మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

సాక్షి వికారాబాద్
మన కొడంగల్
గురువారం | ఆగస్టు | 24 | 2017



దౌల్తాబాద్ మండల కేంద్రంలో కిందిమోసటీ కాలనీలో వాటర్‌ట్యాంకు నుంచి నీరు వృథా అవుతున్నా.. ఎవరూ పట్టిం చుకోవడంలేదు. ట్యాంకుకు నల్లాలు బిగించి నీటి వృథా అరిక ట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94940 18280

కరుణించని వరుణుడు

- ముఖం చాటేసిన వానలు
- ఎండుతున్న పంటపొలాలు
- రైతుల్లో ఆందోళన

దౌల్తాబాద్: ఇరవై రోజుల నుంచి వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నేలలో తడి పూర్తిగా ఆరిపోయి పంట చేలు వాడిపోతున్నాయి. రేగడిపా లాల్లో పరిస్థితి కాస్త మెరుగ్గా ఉన్నప్ప టికీ ఇసుక నేలల్లో పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. ప్రస్తుతం మొక్క జొన్న పంటపొలాలుతాగే దశలో ఉండడం, వానలు పూర్తిగా తగ్గిపోవ డంతో పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపనుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దట్ట మైన మేఘాలు ఏర్పాడి వరుణుడు ఊరిస్తున్నాడే తప్ప వర్షం మాత్రం కుర వడంలేదు. దీంతో రైతులు ఆకాశం కేసి చూస్తు వరుణ దేవున్ని వేడుకుంటున్నారు. మరో వారం రోజులు ఇలాగే పరిస్థితి ఇలాగే కొనసాగితే పంటలు చాలా వరకు పాడయ్యే ప్రమాదం ఉందని రైతులు దిగులుచేందుతున్నారు. మండల పరిధిలోని చాలా గ్రామాల్లో పత్తి, కంది, మొక్కజొన్న పంటలు ఎక్కువగా సాగుచేశారు. వరుణుడు కరుణ చూపకపోవడంతో రైతులు దిగులు పడుతున్నారు. పెట్టుబడు లకు తెచ్చిన అప్పులు ఎలా కట్టుకో వాలని ఆందోళన చెందుతున్నారు.



వాడిపోతున్న మొక్కజొన్న పంట

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి



రక్తనమూనాలను సేకరిస్తున్న యంగ్‌లీడర్ సభ్యులు

దౌల్తాబాద్: మండల పరిధిలోని ఇందాపూర్ గ్రామంలో యంగ్‌లీడర్స్ ఆధ్వర్యంలో రక్తన మూనాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కో–ఆర్డినేటర్ రవినాయక్ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి రక్తనమూనాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. రక్తదానం ఎంతో గొప్పదని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని సూచించారు. ఇందులో 103 మంది రక్తనమూనాలను సేకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్‌కుమార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

లక్ష విత్తనబంతులతో మొక్కలు నాటుతాం

ఎంపీడీఓ హరినందనరావు



బొంరాస్‌పేట: మండల పరిధిలో ఈ ఏడాది వర్షాకాలం ముగిసేనాటికి లక్ష విత్త నబంతులతో మొక్కలు నాటే కార్యక్రమా నికి సిద్ధవుతున్నట్లు ఎంపీడీఓ హరినందన రావు అన్నారు. బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో విలేక రులతో మాట్లాడుతూ.. విత్తనబంతుల ద్వారా ప్రతి గ్రామంలో లక్ష మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. వీటిలో 80వేలు సీతాఫలం విత్తనాలు విసరనున్నామన్నారు. 20శాతం రాగి, మేడి, జువ్వి వంటి భారీ వృక్షజాతి మొక్కలకు విత్తనబంతులు తయారు చేస్తా మన్నారు. ఫలాలు, వృక్షజాతి మొక్కలను విత్తేందుకు సీడ్‌బాల్స్ తయారుచేస్తామన్నారు. ఎన్నెపల్లిలో20వేలు, ఈర్లపల్లిలో 20వేలు, రేగడిమైలారంలో10వేలు, మిగితా గ్రామపంచాయతీల్లో 50వేల విత్తన బంతులు తయారుచేస్తామన్నారు. మరో నాలుగు రోజుల్లో విత్తన బంతులు సిద్ధమవుతాయన్నారు. వానలు కురవని కారణంగా హరిత హారం రెండు వారాలుగా మందగించిందన్నారు. సీడ్‌బాల్స్ కార్యక్ర మంలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరారు.

అంతర్రాష్ట్ర రోడ్డు సర్వే

బొంరాస్‌పేట: మండలంలోని బీజాపూర్–హైదరాబాద్ అంతర్రాష్ట్ర రహదారి వెడల్పు భూసేకరణ పనులను బుధవారం సర్వేయర్ మల్లేశ్ చేపట్టారు. ఈమేరకు సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ఆదేశాల మేరకు అంతర్రాష్ట్రరహదారి భూసేకరణ సర్వే పనులు మరింత ముమ్మరం చేశామని మండల సర్వేయర్ మల్లేశ్ అన్నారు. మండల పరిధిలోని బొంరాస్‌పేట చెరువు శివారు నుంచి మెట్లకుంట వైపు సర్వేచేశారు. రోడ్డు సర్వే విభాగం వారితో పాటు ఇరువక్కల 50 ఫీట్లు వెడల్పు ఉండేలా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తున్నామని సర్వేయర్ చెప్పారు. రోడ్డు మధ్య నుంచి ఇరువైపుల 15 మీటర్ల వరకు పెంచుతూ సర్వే పనులు సాగుతున్నాయన్నారు.

జోరందుకున్న వినాయక విగ్రహాల కొనుగోలు



విగ్రహాల వద్ద కొనుగోలుదారుల సందడి



అమ్మకానికి సిద్ధంగా వినాయక విగ్రహాలు

కొడంగల్ రూరల్ : మండల కేంద్రంలోని ప్రధాన రహదా రిలో శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక విగ్రహాలను అమ్మకానికి ఉంచారు. మండల పరిధిలోని పలు గ్రామాల యువకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం వినాయక విగ్రహాలను కొను గోలు చేసేందుకు షెడ్ల దగ్గర బిజీగా ఉన్నారు. మండల కేంద్రంలోని కోస్గి–తాండూర్ ప్రధాన రహదారి పక్కన షెడ్లలో వినాయక విగ్రహాలను అమ్మకానికి సిద్ధం చేశారు. రూ.50 నుంచి దాదాపు రూ.10వేల వరకు ధరలతో విగ్రహాలను అమ్మకానికి ఉంచారు. వినాయక మండపా లకు డెకరేషన్, పూలు, పూజా సామాగ్రి తదితర వాటి కొనుగోలులో ఆయా కమిటీల సభ్యులు బిజీగా ఉన్నారు.

లోకల్ వాయిస్

సౌకర్యాలు కల్పించాలి



దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో పాఠకులకు సౌకర్యాలు కల్పించాలి. భవనం శిథి లావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అలాగే గ్రంథాలయం లోనే పంచాయతీ సమా వేశాలు నిర్వహిస్తుంటారు. దీంతో పాఠ కులకు ఇబ్బందిగా మారింది. నూతన భవనాన్ని నిర్మించి, రెగ్యులర్ గ్రంథపాల కున్ని నియమించాలి.

ఇస్మాయిల్, దౌల్తాబాద్

వేతనాలు ఇవ్వాలి



గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేస్తున్నా వార్డు సభ్యులకు వేతనాలు ఇవ్వాలి.ప్రస్తుతం సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు వేత నాలు ఎలా ఇస్తున్నారో అలాగే వార్డు సభ్యులకు ఎంతో కొంత వేతనం ఇస్తే బాగుంటుంది. వేతనాలు ఇస్తే గ్రామాభి వృద్ధికి తాము మరింత కృషి చేస్తాం.

లక్ష్మి, వార్డుసభ్యురాలు, ఈర్లపల్లి, దౌల్తాబాద్

అంగన్‌వాడీ చిన్నారులకు శక్తిసామర్థ్య పరీక్షలు

కొడంగల్ రూరల్ : మండల పరిధిలోని పర్సాపూర్ అను బంధ గ్రామం పల్లగుర్లతండా అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు శక్తి సామర్థ్య పరీక్షలు నిర్వహిం చారు. తల్లిదండ్రులకు చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వివ రిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనం తరం చిన్నారుల బరువును లెక్కిస్తూ, ఆరోగ్యంగా ఉండే దుకు పలు సూచనలు అందించారు. చిన్నారులకు పౌష్టి కాహారం తప్పక అందించాలని, ఇంటి పరిసర ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చిన్నా రుల ఆరోగ్య విషయాలు తెలియజేసే ప్రోగ్రెస్‌లను వారి తల్లిదండ్రులకు అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



చిన్నారుల ప్రోగ్రెస్‌లను తల్లిదండ్రులకు అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



మిస్టర్: శాంత్‌మహల్ (తాండూరు) 11.00, 2.00, 6.00, 9.00
శివలింగ: చంద్ర (తాండూరు) 11.00, 2.00, 6.00, 9.00
బాహుబలి–2: శ్రీనివాస్ (తాండూరు) 11.00, 2.00, 6.00, 9.00, శ్రీలక్ష్మీమహల్ 11.30, 2.30, 6.30, 9.30

సర్వేతో రైతుకు మేలు

- జోరుగా సాగుతున్న భూరికార్డుల పరిశీలన
- సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది



రికార్డులను పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

దౌల్తాబాద్: సమగ్ర భూసర్వేలో రికార్డులు, పట్టాదారుల వివరాలు సక్రమంగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. పక్కాగా రికార్డును రూపొందించాలన్నా లక్ష్యంతో పల్లెల్లో రికార్డుల పరిశీలన చేపట్టింది. అన్ని గ్రామాల్లో అధికారులు ఇచ్చిన గడువులోగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి వారికి సంబంధించిన రికార్డులను పరిశీలించి తప్పులను గుర్తించి సరిచేయాలని భావిస్తోంది. దీంతో అన్ని గ్రామాల్లో కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికే మండలంలోని నందారం, గోకఫసల్‌వాద్, సురాయిపల్లి గ్రామాల్లో సర్వే కార్యక్రమం 30శాతం వరకు పూర్తయినట్లు అధికారులు చెప్పారు.

ఒక్కో గ్రామంలో..ఆర్ఐ, వీఆర్ఓ

రికార్డులను పరిశీలించడానికి గ్రామాల్లో ఆర్ఐ, వీఆర్ఓలు 1బీ, పహాణి పట్టుకుని తిరుగుతున్నారు. పంచాయతీ కార్యాలయంలో కూర్చుని రైతుల భూముల వివరాలను చూస్తున్నారు. తప్పులను సరిదిద్దుకోవడానికి కొందరు రైతులు రాకపోవడంతో వారి ఇళ్లకు వెళ్తున్నారు. కొన్ని గ్రామాల్లో తహసీల్దారు, డీటీలు సైతం వెళ్లి రికార్డులను పరిశీలిస్తున్నారు.

పరిశీలన అంశాలివే..

గ్రామాల్లో చనిపోయిన వారి జాబితా తయారు చేస్తూ వారి వారసులను గుర్తిస్తున్నారు. అలాగే ఆన్‌లైన్‌లో లేని భూముల సర్వే నంబర్లు, భూములను గుర్తిస్తున్నారు.సీలింగ్ భూమి ఎంత, ఎవరి చేతుల్లో ఉంది. ఎక్కడైనా ఆక్రమణకు గురైందా అనే పరిశీలన చేస్తున్నారు. ప్రభుత్వ భూమి ఎంత..ఎక్కడైనా ఏమైనా కబ్జాకు గురైందాననే వివరాలను పరిశీలిస్తున్నారు. పట్టాదారు ఖాతాల్లో అధికంగా భూమి ఉంటే గుర్తించి పంచాయతీ కార్యాలయంపై నోటీస్ అంటించి వారం రోజుల్లో తొలగిస్తున్నారు.

రైతులు సహకరించాలి..



గ్రామాల్లో చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన, పరిశీలన కార్యక్రమానికి రైతులు సహకరించాలి. భూముల వివరాలను పట్టాదారులు సరిచూసుకోవాలి. తప్పులుంటే సరిదిద్దుకోవాలి. గడువు వరకు పరిశీలన పూర్తి చేస్తాం.

– సూర్యనారాయణరావు, తహసీల్దారు, దౌల్తాబాద్

నిర్లక్ష్యం చేస్తే చర్యలు : డ్వామా పీడీ

దౌల్తాబాద్: ఉపాధి హామీలో పనులు చేయకుండా కూలీలు చేసిన పనులకు బిల్లులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ జాన్సన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి, ఐకేపీ సిబ్బందితో హరితహారం, ఉపాధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హరితహారంలో ఇప్పటి వరకు మండలంలో ఎన్ని మొక్కలు నాటారు...ఎంత పేమెంట్ చేశారని గ్రామ పంచాయతీ వారిగా వివరాలు తెలుసుకున్నారు. అయితే చాలా పంచాయతీల్లో మొక్కలు నాటి పేమెంట్ చేయడంలో నిర్లక్ష్యం చేసిన ఫీల్డ్‌అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఇప్పటి వరకు 2.15లక్షలు మొక్కలు నాటి కేవలం 33వేల మొక్కలకే పేమెంట్ చేయడం ఏమిటని ఏపీఓను ప్రశ్నించారు. ప్రతి రోజు కార్యాలయానికి వచ్చి ఆడుకుంటున్నారా..లేదా నిద్రపోతున్నారా అని నిలదిశారు. అనంతరం గ్రామాల్లో ఉపాధి పనులు జియోట్యాగ్ ద్వారా చేయడంలో నిర్లక్ష్యం చేసిన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. సమావేశానికి రాని ఇండాపూర్ ఫీల్డ్‌అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీడీ విజయలక్ష్మి, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఏపీఓ దస్తయ్య, ఏపీఎం శ్రీనివాస్, సీసీలు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ప్రాధాన్యతనిస్తాం

మున్నూర్‌కాపు సంఘం ట్రస్టు బోర్డు మెంబర్ గంప చంద్రమోహన్

కొడంగల్: విద్యకు మొదటి ప్రాధాన్యతనిస్తూ ప్రతి పేద విద్యార్థి అభివృద్ధి సాధించేలా కృషి చేస్తున్నట్లు మున్నూర్‌కాపు సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ట్రస్టీ బోర్డు మెంబర్ గంప చంద్రమోహన్, ట్రస్టీ బోర్డు మెంబర్ యం.ఆర్.వెంకట్రావ్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు వసతిగృహ సౌకర్యం కల్పిస్తూ జిల్లాలకు చెందిన బలహీనవర్గాల, మున్నూరుకాపు విద్యార్థులకు ఉన్నత విద్య నందించేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 154మంది విద్యార్థులకు సౌకర్యం కల్పిస్తున్నట్లు, ఈ ఏడాది నుంచి బాలికలకు వసతిగృహ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 2016–17సంవత్సరం వరకు 3527మంది విద్యార్థినీ, విద్యార్థులకు సుమారు రూ.13లక్షలు విలువ చేసే నోటుపుస్తకాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, కొడంగల్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రమోహన్

న్యూస్ బాక్స్

అక్షయపాత్రతో మహిళలకు ఉపాధి కరవు

బొంరాస్‌పేట: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అంటగట్టడం సరికాదని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి చంద్రయ్య అన్నారు. ఏజెన్సీ సభ్యులుగా పనిచేస్తున్న మహిళలు ఉపాధిని కోల్పోతారని చెప్పారు. ఈ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు.

వాహనాల తనిఖీలు ముమ్మరం

దౌల్తాబాద్: వినాయక చవితి, బక్రీద్ పండుగల సందర్భంగా ముందస్తు చర్యగా పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా కొడంగల్ మండలం రావల్‌పల్లి దగ్గర అంతర్రాష్ట్ర రహదారిపై చెక్‌పోస్టు ఏర్పాటు చేసి కొడంగల్ పోలీసులు వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా మూగజీవాలను తరలించకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. చెక్‌పోస్టు దగ్గర కొడంగల్ సీఐ శంకర్ పరిస్థితిని సిబ్బందిని అడిగితెలుసుకున్నారు.

మున్నూరుకాపు సంఘం మండల కార్యవర్గం ఎన్నిక



నూతన అధ్యక్షుడు అనంతప్రసాద్‌ను సన్మానిస్తున్న ట్రస్టీ బోర్డు మెంబర్లు

కొడంగల్ రూరల్ : మున్నూరుకాపు సంఘం మండల కార్యవర్గాన్ని బుధవారం మున్నూరుకాపు ట్రస్టీ బోర్డు మెంబర్లు గంప చంద్రమోహన్, యంఆర్.వెంకట్రావు జిల్లా అధ్యక్షుడు పెద్ది పెంటయ్య, జిల్లా కార్యదర్శి జైపాల్‌రెడ్డి, సంఘం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా అరిగె అనంతప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా మున్నూరు బిచ్చప్ప, ఉపాధ్యక్షుడిగా ఓంప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా సిర్‌సన్ శ్యాసుందర్, కోశాధికారిగా బాకారం చంద్రశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

Zone Guide

24 వరకు ఎస్సీ,ఎస్టీ సర్పంచ్‌లకు శిక్షణ

బొంరాస్‌పేట: మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ సర్పంచ్‌లకు ఈనెల 24వరకు టీఎస్‌ఐటీఏఆర్‌డీ (టీసీపార్డ్) ఆధ్వర్యంలో శిక్షణ ఉంటుందని ఎంపీడీఓ హరినందనరావు అన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న శిక్షణకు మండలంలోని ఎస్సీ, ఎస్టీ సర్పంచులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీఓ తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల 'మాస్‌లీవ్'

బొంరాస్‌పేట: పంచాయతీ కార్యదర్శులపై పనిభారం, రాజకీయ ఒత్తిళ్లను వ్యతిరేకిస్తూ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు 'మాస్ లీవ్'ను ప్రకటిస్తూ బుధవారం ఎంపీడీఓ హరినందనరావుకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శుల కొరత ఉన్నందున నిత్యం పని భారం, ఒత్తిడికి గురవుతున్నామని మండల పంచాయతీ కార్యదర్శులు అన్నారు. అందుకు తోడు రాజకీయ ఒత్తిళ్లు తట్టుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సంఘ పక్షాన మాస్‌లీవ్‌ను ప్రకటిస్తున్నామని పంచాయతీ కార్యదర్శులు రమేశ్, డేవిడ్‌రాజ్, తదితరులు తెలిపారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

బొంరాస్‌పేట: ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్యాయం కలిగించే విధంగా ఉన్న సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఎస్ వర్తించే మండల ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని చౌదర్‌పల్లిలో సీఆర్‌సీ సమావేశం అనంతరం ఉపాధ్యాయులు సీపీఎస్ రద్దును కోరుతూ రాష్ట్ర వ్యాప్త ఆందోళన గోడపత్రికలను విడుదల చేశారు. సెప్టెంబర్1న విద్రోహక దినంగా భావిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు.

కృషితోనే ఉన్నత శిఖరాలకు

కొడంగల్ రూరల్ : విద్యార్థి దశ ఎంతో కీలకమైందని పట్టుదలతో చదువుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరేందుకు కృషి చేయాలని మున్నూరుకాపు ట్రస్టీ బోర్డు మెంబర్లు గంప చంద్రమోహన్, యంఆర్.వెంకట్రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీమహలక్ష్మి వేంకటేశ్వర స్వామివారి పుష్కరిణీ ఆవరణలో మున్నూరుకాపు విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, శంకరప్ప, ఓంప్రకాష్,చంద్రశేఖర్ న్నారు.

అధికార్ల ఫోన్ నంబర్లు

దౌల్తాబాద్ మండల ఉపాధి హామీ ఫీల్డ్‌అసిస్టెంట్ల ఫోన్

కుదురుమళ	వెంకటయ్య	70955–03946
బాలంపేట	శ్రీనివాస్‌రెడి	70955–03952
నందారం	శ్రీనివాస్	70955–03936
ఇండాపూర్	మల్లప్ప	70955–04483
గోకఫసల్‌వాద్	అనంతయ్య	70955–03945
పోల్కంపల్లి	సురేందర్‌రెడి	70955–03943
తిమ్మారెడ్డిపల్లి	రాములు	70955–03948
దేవర్‌ఫసల్‌వాద్	అనిత	70955–03944
గుండేపల్లి	వెంకటేష్	70955–03950
సురాయిపల్లి	యశోద	70955–03947
టెక్నికల్ అసిస్టెంట్లు...		
వీరేషలింగం		70955–03941
ఆంజనేయులు		70955–59720
ఇషాక్‌హెరాల్డ్		70955–50119
నర్సింలు		70955–12678




నర్సరీలో పెంచిన మొక్కలు

హరితం.. చేరని లక్ష్యం

టార్గెట్ 35.60 లక్షల మొక్కలు
- నాటింది 9.76 లక్షలు...
- 30 శాతం కూడా చేరుకోని వైనం
- గుంతలు తీయడంలో తీవ్ర జాప్యం
- వేధిస్తున్న కూలీల కొరత

పరిగి:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం.. లక్ష్యం చేరటంలేదు. ఇప్పటి వరకు కనీసం 30 శాతానికి మించలేదు. మరోవైపు నాటాల్సిన మొక్కలకు గుంతలు తీయించటంలో అధికారులు విఫలమవుతున్నారు. వ్యవసాయ సీజన్ కావటంతో కులీలు రావటం ఇబ్బందిగా మారింది. నిర్దేశించిన లక్ష్యానికి, తీసిన గుంతలకు, నాటిన మొక్కలకు పొంతన లేకుండా పోయింది.

నియోజకవర్గంలో మొక్కలు అందుబాటులో ఉన్నప్పటికీ అవి నాటేందుకు అవసరమైన గుంతలకు ప్రస్తుతం తీసిన గుంతలకు తీవ్ర వ్యత్యాసం కనిపిస్తోంది. వ్యవసాయ పనులు ఉండే సీజన్ కావటంతో గుంతలు తీసేందుకు గగనంగా మారింది. వేసవి సీజన్లో ఒక్కో మండలంలో సగటున రోజుకు 5వేల మంది కూలీలు వచ్చే వారు. ప్రస్తుతం 300 మించి కూలీలు పనులకు రావటంలేదు. రైతులు ఆసక్తి కనబరుస్తున్న టేకు మొక్కల కొరత కూడా సమస్యకు కారణమవుతోంది. రెగ్యులర్‌గా కూలీ పనులకు వచ్చే వారికి సంబంధించి పనిదినాలు ఇప్పటికే 100 రోజులు అయిపోవటంతో వారిని పనులకు పిలవటం అడ్డంకిగా మారింది.

ఆర్భాటంగా నిర్వహిస్తున్న హరితహారం లక్ష్యం చేరటానికి ఇంకా ఆమడ దూరంలో ఉన్నామని వారు నిర్దేశించుకున్న గణాంకాలే చెబుతున్నాయి. పరిగి నియోజకవర్గంలో 89 గ్రామ పంచాయతీలు ఉండగా 40 వేల మొక్కల చొప్పున 35.60 లక్షల మొక్కలు నాటాల్సి ఉంది. నాలుగు మండలాల్లో కలిపి ఉపాధి హామీ అధికారులు 9.46 లక్షల గుంతలు తీయించారు. ఇప్పటి వరకు ఇతర వర్గాలు స్వయంగా తీసుకున్న గుంతల్లో నాటిన మొక్కలు కలుపుకుని 9.76 లక్షలు నాటారు. అంటే ఇప్పటికీ లక్ష్యంలో 30 శాతం కూడా చేరుకోలేదని స్పష్టమవుతున్నది.

మండలాల వారీగా ఇదీ పరిస్థితి..
పరిగి మండలంలో 22 గ్రామపంచాయతీలు ఉండగా 8.80 లక్షల మొక్కలు నాటాలన్నది లక్ష్యం. ఇప్పటి వరకు 1.48 లక్షల గుంతలు తీయగా అందులో 1.37 లక్షల మొక్కలు నాటారు. దోమ మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా 8.40 లక్షల మొక్కలు నాటాల్సి ఉంది. ఇప్పటి వరకు 2.15 లక్షల గుంతలు తీయగా 2.10 లక్షల మొక్కలు నాటారు. పూడూరు మండలంలో 22 పంచాయతీలు ఉండగా 8.80 లక్షలు మొక్కలు నాటాల్సి ఉంది. ఇప్పటి వరకు 2.24 లక్షల గుంతలు తీయగా 2.15 లక్షల మొక్కలు నాటారు. కుల్కచర్ల మండలంలో 24 పంచాయతీలు ఉండగా 9.60 లక్షల మొక్కలు నాటాల్సి ఉంది. ఇప్పటి వరకు 4.12 లక్షల మొక్కలు నాటారు.


పరిగి మండలంలో మొక్కలు నాటుతున్న విద్యార్థినులు

మొక్కల కోసం దరఖాస్తు చేసుకోవాలి



మొక్కలు పెంచాలనుకునే వారు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలి. ఎన్ని మొక్కలు అవసరం.. ఏరకానికి చెందిన మొక్కలు అవసరమో అందులో సూచించాలి. దరఖాస్తుదారుడు మొక్కలు ఎక్కడ నాటాలనుకుంటున్నారు, వారికున్న పొలం వివరాలు సూచించాలి. ఇళ్లముందు, దారుల వెంట, పొలం, చెరువుల గట్లు, ఎక్కడైనా మొక్కలు నాటుకోవచ్చు.. స్థలం చూపిస్తే ఉపాధి హామీలో భాగంగా గుంతలు కూడా తవ్విస్తాం..

–విజయప్ప. ఎంపీడీఓ, పరిగి

న్యూస్ బాక్స్

విద్యార్థులకు వైద్య పరీక్షలు


విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సురేశ్

దోమ: మండల పరిధిలోని దిర్సంపల్లి ఐలాబాద్ తండాలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆరుగురు విద్యార్థులకు వివిధ లోపాలు ఉండటంతో మెరుగైన చికిత్స కోసం రెఫర్ చేశారు. అనంతరం వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. వయస్సుకు తగ్గట్టు వారి బరువు, ఎత్తు ఉండాలని, పోషకాహార లోపంతో తదితర సమస్యలతో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి


ఇప్పాయిపల్లి పాఠశాలలో అన్నాన్ని పరిశీలిస్తున్న సంధ్య

కుల్కచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఇప్పాయిపల్లి ఎంపీటీసీ సభ్యురాలు సంధ్య అన్నారు. బుధవారం ఇప్పాయిపల్లిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం రుచి చూశారు. మెనూ ప్రకారం వండుతున్నారా? లేదా? అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. తప్పని సరిగా వారంలో మూడు గుడ్లు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరందాములు, పాఠశాల చెర్మన్ చెన్నయ్య తదితరులు ఉన్నారు.

పర్యావరణానికి మట్టి ప్రతిమలే మేలు


కుల్కచర్ల: మట్టి వినాయకులతో విద్యార్థులు


దోమ: ఉన్నత పాఠశాలలో మట్టి గణపతి

కుల్కచర్ల: అందరం మట్టి వినాయకులనే పూజిద్దామని, పర్యావరణాన్ని కాపాడుదామని మండల కేంద్రంలోని విద్యార్థినులు నడుంకట్టారు. బుధవారం చెరువులోని మట్టిని తీసుకవచ్చి బాలికల పాఠశాలలో వినాయకులను తయారు చేశారు. మట్టి వినాయకులనే పూజించాలని తీర్మానం చేశారు. వినాయక ప్రతిమలను విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులు తయారు చేశారు.

బాలుర ఉన్నత పాఠశాలలో..
దోమ: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ సంవత్సరం విద్యార్థులు మట్టి వినాయకున్ని ప్రతిష్ఠించాలని భావించి శ్రీకాంత్, కయూం అనే విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో మట్టి ప్రతిమను తయారు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు తమ వంతు కృషిగా మట్టి వినాయకున్ని తయారు చేశామని విద్యార్థులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో కూడా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులకు పూజిస్తే మేలు జరుగుతుందన్నారు.

రూ. 30 లక్షలతో అభివృద్ధి పనులు


- పరిగి సర్వసభ్య సమావేశంలో సభ్యుల తీర్మానం


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ విజయమాల

పరిగి: రూ. 30 లక్షలతో పట్టణంలో అభివృద్ధి పనులు చేపడతామని మేజర్ పంచాయతీ సర్పంచ్ విజయమాల అన్నారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులకు సంబంధించి పలు తీర్మానాలు చేశారు. ఇందు కోసం ఇటీవల 14వ ఆర్థిక సంఘం నుంచి మంజూరైన రూ. 30 లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించారు. సెంటర్ లైటింగ్ సిస్టమ్‌కు నూతన లైట్ల ఏర్పాటు, ఆయా కాలనీల్లో లైట్ల ఏర్పాటు, సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, అవసరమైన చోట పోల్స్ తదితర పనులు చేయాలని నిర్ణయించారు. వినాయక చవితి, బక్రీద్ పండగలు నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రజలు కలిసి రావాలని కోరారు. పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ అశోక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సీసీరోడ్లు ఏర్పాటు చేయాలి



గ్రామంలో రోడ్లన్నీ బురద మయంగా మారాయి. వర్షం పడితే ఇంట్లో నుంచి బయటికి రాలేకపోతున్నాం. మంచిగా ఉన్న రోడ్లను గ్రామపంచాయతీలకు ఆన్‌లైన్ కనెక్షన్ పేరుతో తవ్వేస్తుండటంతో పాడైపోతున్నాయి. గుంతలు పడి నీరు నిలుస్తోంది. ప్రభుత్వం సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలి.

- రాఘవేందర్‌రెడ్డి పుట్టపహాడ్, కుల్కచర్ల మండలం

చైనా వస్తువులు వాడొద్దు



ప్రతి గ్రామంలో, పాఠశాలలో చైనా వస్తువులు వాడకుండా స్వదేశీ వస్తువులే వాడే విధంగా తీర్మానం చేయాలి. ముందుగా విద్యార్థులకు అవగాహన కల్పించాలి. వారి ఇళ్లల్లో వారి తల్లిదండ్రులు కూడా చైనా వస్తువులు వాడొద్దని చెప్పాలి.

- బుచ్చిలింగం, తపస్ జిల్లా కార్యదర్శి, కుల్కచర్ల

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



నేనే మంత్రి.. నేనే రాజు సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

జయ జానకి నాయక: శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

ఫిదా: భవాని 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

సెల్ 9666949797

హరితహారంలో భాగస్వాములు కావాలి



పరిగి: పంచాయతీ ఆవరణలో మొక్క నాటుతున్న సర్పంచ్ తదితరులు



కుల్కచర్ల: అంగన్‌వాడీ కేంద్రంలో..

పరిగి: హరితహారంలో బాధ్యతగా అందరూ భాగస్వాములు కావాలని, ఈ కార్యక్రమం నేటి సమాజానికి ఎంతో అవసరమని సర్పంచ్ విజయమాల, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సురేందర్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు సమద్ అన్నారు. బుధవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా పరిగిలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తాతల కాలంలో ఏ కార్యక్రమం చేపట్టకుండానే మొక్కలు పెంచితే వాటి ఫలాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ఇప్పుడు అందరం చదువుకున్నా.. మొక్కలు నాటేందుకు ఉపక్రమించటంలేదన్నారు. బావితరాలకు ఎంతగానో ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ అశోక్, పరిగి ఉపసర్పంచ్ ఎదిరే పద్మ, గ్రామ పంచాయతీ సభ్యులు, నాయకులు మౌలానా, బషీర్, లక్ష్మీ, ఉమాదేవి, బొట్టు కృష్ణ, పోచమ్మ, పద్మమ్మ, రాజు, వినోద్, తదితరులు పాల్గొన్నారు. చిగురాల్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మొక్కలపై అవగాహన కల్పించారు. అనంతరం జామ, అల్లనేరేడు, పూలు తదితర పెరటి మొక్కలు విద్యార్థులకు అందజేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసీ సభ్యులు, నర్సింహులు, శ్రీనివాస్, కృష్ణ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

కుల్కచర్ల: కామునిపల్లిలో బుధవారం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బాలింతలకు, గర్భిణులకు అంగన్‌వాడీ టీచర్ పండరిబాయి మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి శ్రద్ధగా సంరక్షించాలని సూచించారు.

Zone Guide

నేడు ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ



ప్రభాకర్‌గుప్త, మేఘమాల

పరిగి: వినాయక చవితిని పురస్కరించుకుని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేస్తామని ఐవీఎఫ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మలిపెద్ది మేఘమాల, ప్రభాకర్‌గుప్త తెలిపారు. 200 మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఉదయం 10 గంటలకు పరిగిలోని బాహార్‌పేట్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని తమ నివాసంలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మట్టి వినాయకులు ప్రతిష్ఠించే సంప్రదాయాన్ని పెంపొందించటం.. పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న కృషిలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇతర వివరాలకు 9491160704 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

పూడూరు: సీపీఎస్ విధానం రద్దు కోసం ఉపాధ్యాయులు సామూహిక సెలవుల్లో పాల్గొనాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు అమర్‌నాథ్ తెలిపారు. బుధవారం చన్గోముల్ పాఠశాల ఆవరణలో ఈమేరకు వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేయకుంటే ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ఉపాధ్యాయ సంఘాలు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా వచ్చే నెల 1న సామూహిక సెలవులు పెడుతున్న పత్రాన్ని మండల ఇన్‌చార్జి విద్యాధికారి అంజిలయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు గురురాజ్, నర్సింలు, హెచ్ఎం భీమయ్య, ఉపాధ్యాయులు మహేందర్, విఠలయ్య, నజీరా, అనిత పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేసుకోవాలి



కేసీఆర్ కిట్టు అందజేస్తున్న వైద్యులు

కుల్కచర్ల: గర్భిణులు తప్పని సరిగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మురళీ కృష్ణ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన ఎర్రగోవింద్ తండాకు చెందిన సుశీలకు కేసీఆర్ కిట్టు అందించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం చేయించుకున్నవారికి 12 వేల రూపాయలతో పాటు కేసీఆర్ కిట్టు పంపిణీ చేస్తున్నామన్నారు. గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చిన్నారులకు టీకాలు తప్పనిసరి



పూడూరు: చిన్నారులందరికీ తప్పనిసరిగా తట్టు, రుబెల్లా టీకాలను వేయించాలని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మధుసూదన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కెరవెళ్లి పాఠశాలలో చిన్నారులకు టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాలు వేయించి ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవాలని సూచించారు. వాతావరణం వల్ల వచ్చే మార్పులతో పిల్లలకు జ్వరాలు, దగ్గ తదితర వ్యాధుల బారిన పడుతుంటారన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు.

త్రీ ఆర్స్‌పై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ హరిశ్చందర్

దోమ: విద్యార్థులకు త్రీఆర్స్‌పై అవగాహన కల్పించాలని మండల విద్యాధికారి హరిశ్చందర్ అన్నారు. బుధవారం బొంపల్లి ఉన్నత పాఠశాలలో ఆంగ్లం, భౌతికశాస్త్రం, త్రీఆర్స్‌పై ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎంఈఓ పాల్గొన్నారు.

ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు త్రీఆర్స్‌పై విద్యార్థులకు మంచి అవగాహన కల్పిస్తున్నారన్నారు. సబ్జెక్ట్ ప్రకారం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా మంచి స్పందన లభిస్తుందన్నారు. ఉన్నత పాఠశాలలో మాత్రం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నామమాత్రంగా అవగాహన కల్పిస్తున్నారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రీ ఆర్స్‌పై అవగాహన కల్పిస్తే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

పూడూరు: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సర్కార్ కృషిచేస్తున్నదని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశం అన్నారు. బుధవారం మండల పరిధిలోని కంకల్‌లో రూ. 5 లక్షల వ్యయంతో గ్రామంలో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్‌భగీరథ కార్యక్రమం ద్వారా వచ్చే డిసెంబర్ నాటికి ప్రతి ఇంటికి మంచి నీటిని అందిస్తామన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో చెరువుల్లో పూడికతీత పనులు పూర్తి చేశారని తెలిపారు. అర్హులైన వారందరికి పింఛన్లు, ఆహార భద్రత కార్డులను అందజేసినట్టు తెలిపారు.

సోదరభావంతో పండుగలు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న చన్గోముల్ ఎస్ఐ ఆంజనేయులు

పూడూరు:

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, బక్రీద్ పండగను శాంతియుతంగా జరుపుకోవాలని చన్గోముల్ ఎస్ఐ ఆంజనేయులు అన్నారు. బుధవారం ఆయన మన్నెగూడ పరిధిలోని జేకే పంక్షన్‌హాల్‌లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, యువజన, ముస్లిం పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిష్ఠించే ప్రతిమలకు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. విద్యుత్తు, మైక్ ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అన్నారు. వివాదాస్పద స్థలాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించరాదన్నారు. డీజేలకు అనుమతులు లేవని ఎవరైనా పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంటపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకునే బాధ్యత ఉత్సవ నిర్వహణ కమిటీలదేనన్నారు. సోదరభావంతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ యాదయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశం, బీజేపీ మండల అధ్యక్షుడు అనంతరాములు, పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేశం, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



చంద్రకాంత్

అంశం: శాంతిభద్రతలు

కుల్కచర్ల ఎస్ఐ



ప్రశ్న: గణపతి ఉత్సవాలకు తీసుకుంటున్న చర్యలు ఏమిటీ?

ఎస్ఐ: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే మండల కేంద్రంలో శాంతి సమావేశం నిర్వహించాం. వినాయక చవితి, బక్రీద్ పండుగల విషయంలో పలు విషయాలు వివరించాం.

ప్రశ్న: డీజేలకు అనుమతి ఉందా?

ఎస్ఐ: డీజేలకు అనుమతి లేదు. రహస్యంగా పెడితే డీజేలను సీజ్ చేస్తాం. అటు నిర్వాహకులపై, డీజే ఓనర్లపై కూడా చర్యలుంటాయి.

ప్రశ్న: రెండు పండుగలు ఉన్న దృష్టా ప్రజలకు ఇస్తున్న సూచనలు ఏమిటీ?

ఎస్ఐ: వినాయకచవితి, బక్రీద్ రెండు పండుగలు ఉన్నందునా అన్ని వర్గాల ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి.

ప్రశ్న : మంటపాలకు అనుమతులు ఇస్తున్నారా?

ఎస్ఐ: దరఖాస్తులు పెట్టుకున్న వారికి ఎక్కడ ఏర్పాటు చేస్తునారో పరిశీలించి అనుమతులు ఇస్తున్నాం.

ప్రశ్న: మైక్‌సెట్‌లకు కూడా అనుమతి తీసుకోవాలా?

ఎస్ఐ: మైక్ సెట్‌లకు కూడా డీఎస్పీ నుంచి అనుమతి తీసుకోవాలని, దానికి నియమ నిబంధనలు ఉన్నాయి. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు పెట్టకూడదు. గ్రామాల్లో మా సిబ్బంది రాత్రి, పగలు పెట్రోలింగ్ నిర్వహిస్తాం. -కుల్కచర్ల

పరిమితి దాటొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రామచంద్రుడు



ఆటో డ్రైవర్‌కు డిజిటల్ కార్డును అందిస్తున్న డీఎస్పీ తదితరులు

- నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలి
- డీఎస్పీ రామచంద్రుడు, సీఐ ప్రతాపలింగం
- తాండూరులో ఆటో డ్రైవర్లకు డిజిటల్ ఐడీ కార్డుల అందజేత

తాండూరు:

ఆటోలలో పరిమితికి మంచి ప్రయాణికులను తరలిస్తే ఉపేక్షించేది లేదని తాండూరు డీఎస్పీ రామచంద్రుడు హెచ్చరించారు. స్థానిక భవాని ఫంక్షన్‌హాల్‌లో పట్టణ సీఐ ప్రతాపలింగం ఆధ్వర్యాన బుధవారం ఆటో డ్రైవర్లకు డిజిటల్ ఐడెంటిటీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ.. పట్టణంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఆటోవాలాలు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా అడ్డగోలుగా వాహనాలు నడిపిస్తున్నారని తెలిపారు. ఇకనుంచి రూల్స్ పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఆటోలలో పరిమితికి ప్రయాణికులను తరలించడం ద్వారా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుందని చెప్పారు. ఆటోలను పోటాపోటీగా అతివేగంగా నడిపిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. సీఐ ప్రతాపలింగం మాట్లాడుతూ.. ఆటోలలో సౌండ్‌బాక్స్‌లను తొలగించాలని తెలిపారు. ఎవరైనా డెక్కులు పెట్టుకుని ఆటోలను నడిపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యాసంస్థల వద్ద ఆటోడ్రైవర్లు ఓవర్ యాక్షన్ చేస్తే మూల్యం తప్పదన్నారు. షీటీంలకు చిక్కితే జైలుకు పంపిస్తామని తెలిపారు. కష్టపడి పనిచేసుకోవడంతో పాటు మానవతా దృక్పథంతో ప్రజా సేవ చేయాలని కోరారు. ఆటోల ద్వారా అక్రమ, నిషేధిత వస్తువులు సరఫరా చేయడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం వంటివి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టంచేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్, మున్సిపల్ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింహులు, తాండూరు పట్టణ ఎస్సై నాగార్జున తదితరులు ఉన్నారు.



తాండూరు-వికారాబాద్ ప్రధాన రహదారిలో ధారూరు బస్టాండు వద్ద బీటీ రోడ్డుపై పెద్ద గుంత పడింది. తాగునీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - ధారూరు:

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9985223745

zone guide

మొక్కలకు జీవం



మొక్కలు నాటుతున్న సర్పంచ్ మంజుల

తాండూరు: 'హరితం అభాసుపాలు' శీర్షికతో బుధవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి చెంగోల్ గ్రామ సర్పంచ్ గౌడి మంజుల స్పందించారు. పంచాయతీ కార్యాలయం వెనకాల వృథాగా పడేసిన మొక్కలను.. యుద్ధప్రాతిపదికన ప్రభుత్వ పాఠశాల ఆవరణ, పశువైద్యా కార్యాలయం ఆవరణల్లో నాటించారు. పంచాయతీ కార్యదర్శి పార్వతమ్మతో కలిసి స్వయంగా మొక్కలు నాటారు. ప్రతీ మొక్కను జాగ్రత్తగా పరిరక్షిస్తామని స్పష్టంచేశారు.

నేడు జిల్లా ఆస్పత్రిలో గర్భిణులకు వైద్య సేవలు

తాండూరు: తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో గురువారం గర్భిణులకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు చేయనున్నట్లు సిబ్బంది తెలిపారు.

తాండూరులో కూరగాయల ధరలు.. కిలోకు

టమాట	రూ.50	బీన్స్	రూ.60
ఆలుగడ్డ	రూ.20	బీర	రూ.40
దొండ	రూ.50	కాకర	రూ.40
క్యారెట్	రూ.80	వంకాయ	రూ.40
ఉల్లి	రూ.40	చిక్కుడు	రూ.40
పచ్చి మిర్చి	రూ.40	క్యాలీఫ్లవర్	రూ.30
క్యాబేజి	రూ.30	కీర	రూ.40
బెండ	రూ.30	క్యాప్సికం	రూ.60

ఇంగ్లిష్‌పై భయాన్ని పోగొట్టాలి

కరన్‌కోట్: తాండూరు మండల పరిధిలోని కరన్‌కోట్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఫిజికల్ సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులపై బుధవారం స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ జరిగింది. మండల పరిధిలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు ఇందులో పాల్గొన్నారు. విద్యార్థులకు ఆంగ్లంపై భయాన్ని తొలిగించడానికి ప్రత్యేక దృష్టి సారించాలని, త్రీ ఆర్స్, పాఠాల బోధన, ఇన్‌స్పైర్ తదితర విషయాలపై చర్చించారు. ప్రతీ విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపర్చుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం షభానా, ఉపాధ్యాయులు ఆరాధనా, వాసుదేవ్ ఉన్నారు.

పేద విద్యార్థులకు చేయూత



విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న శ్రీనివాస్

తాండూరు: వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ తరపున పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద విద్యార్థులను ఆదుకుంటామని క్లబ్ కార్యదర్శి నెమలిగ శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని ఐనెల్లి శివారులోని కేజీబీవీలో విద్యార్థులను దుస్తులు, క్రీడా సామగ్రి, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లక్ష్యమన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో సేవలు విస్తృతం చేస్తామని చెప్పారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ భవాని, క్లబ్ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, కోశాధికారి నరేష్‌కుమార్, సభ్యులు ప్రమోద్, శ్రీనివాస్, వెంకట్‌దాస్, కల్వజగదీష్ ఉన్నారు.

శ్రీసాయి కళాశాలలో దూరవిద్య కోర్సులు



కరపత్రాన్ని విడుదల చేస్తున్న నిర్వాహకులు

తాండూరు టౌన్: అందరూ చదవాలి, అందరూ ఎదగాలనే ఉద్దేశంతో తమ కళాశాలలో దూరవిద్య కోర్సులను ప్రవేశ పెట్టినట్లు స్థానిక శ్రీసాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మల్లేశ్‌యాదవ్ అన్నారు. ఎలాంటి విద్యార్హత లేకున్నా, ఇంటర్, పదోతరగతి పాస్ అయిన, ఫెయిల్ అయినా పై చదువుల కోసం ఇది ఎంతో సహకరిస్తుందని తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తరపున తమ కళాశాలలో అన్ని డిగ్రీ, పీజీ, బీఎల్ఐఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోర్సులకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

12
మన తాండూరు
సాక్షి వికారాబాద్
గురువారం | ఆగస్టు | 24 | 2017



వెండితెర



నిన్నుకోరి: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00
నేనేరాజు నేనేమంత్రి: శాంతిమహల్ 11.00, 2.00, 6.00, 9.00
ఫిదా: శ్రీలక్ష్మీమహల్ 11.30, 2.30, 6.30, 9.30
జయ జానకి నాయక: చంద్ర 11.00, 2.00, 6.00, 9.00


సామూహిక సెలవును జయప్రదం చేయాలి

వికారాబాద్ అర్బన్: సెప్టెంబర్ 1వ తేదీన జరిగే సామూహిక సెలవును విజయవంతం చేయాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విరల్ కోరారు. వికారాబాద్ కొత్తగడి ఉన్నత పాఠశాలలో సామూహిక సెలవు పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీ తరువాత నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ ఒక శాపమని పేర్కొన్నారు. ఈ విధానంతో ఉద్యో గ, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని కోరారు. సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులందరూ సెలవు పెట్టి వికారాబాద్ ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నాకు చేద్దామని చెప్పారు.

లోకల్ వాయిస్

పనులు వేగిరం చేయాలి

పెద్దేముల్ మండలం నాగులపల్లి కల్వర్టు పనులు వేగవంతం చేయాలి. చినుకు పడితే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. దీంతో నాగులపల్లికి రుద్రారం మీదుగా వెళ్లాల్సివస్తోంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు చెప్పినా లాభం లేదు. పనులు ప్రారంభించి సుమారు 3నెలలు దాటింది. త్వరగా పూర్తి చేయాలి.



- బస్వరాజ్, సర్పంచ్, నాగులపల్లి

ట్రాఫిక్‌ను నియంత్రించాలి

కోట్‌పల్లిలో ప్రతీ సోమవారం వారాంతపు సంత నిర్వహిస్తారు. ఈ రోజున బస్టాండ్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులను నియమించాలి. ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారడంతో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేశాం.



- అన్వర్, కోట్‌పల్లి

ఉపాధి కూలీ కష్టాలు

ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి చెన్‌గేస్‌పూర్ గ్రామానికి చెందిన మల్లేశం. ఇతను ఉపాధి కూలీ. మూడు నెలల క్రితం చేసిన ఉపాధి పనులకు సంబంధించిన డబ్బులు ఖాతాలో పడలేదు. దీంతో బుధవారం ఉపాధి కార్యాలయానికి వచ్చాడు. అధికారులు ఎవరూ రాకపోవడంతో అలిసిపోయి.. ఆఫీసు ఎదుట ఉన్న ఇసుక కుప్పపై ఇలా కునుకు తీశాడు. తన భార్య మున్నెమ్మ ఆరోగ్యం బాగోలేదని.. ఆస్పత్రిలో చూపించేందుకు డబ్బులు లేకపోవడంతో.. కూలి పైసల కోసం వచ్చానని తెలిపాడు. కొద్దిసేపటి తర్వాత వచ్చిన అధికారులకు తన సమస్యను వివరించాడు. కూలి డబ్బులు అందేలా చూడాలని వేడుకున్నాడు.

- తాండూరు:



మట్టి వినాయకులను పూజిద్దాం

తాండూరు టౌన్:

మట్టి వినాయకులనే పూజించి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోట్రిక విజయలక్ష్మి సూచించారు. బుధవారం ఆమె 28వ వార్డులో పలువురికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు ఇంటికో మొక్క నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానికులకు మొక్కలు పంపిణీ చేశారు. ప్లాస్టిక్ మహమ్మారిని రూపుమాపాలని కోరుతూ పలువురికి జూట్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. మానవ ప్రమేయంతో వాతావరణ కాలుష్యం తీవ్రంగా పెరిగిపోతుందన్నారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగించి పర్యావరణానికి పెద్ద చేటు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని రూపుమాపేందుకు అందరూ మొక్కలు పెంచాలన్నారు. వినాయక చవితి సందర్భంగా పెద్దపెద్ద రంగు రంగుల వినాయకులను పూజించి, అనంతరం నీటిలో వదిలేయడం వల్ల జలకాలుష్యం ఏర్పడుతోందన్నారు. ప్రమాదకరమైన రంగుల విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను పూజించడం శ్రేయస్కరమన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణానికి మేలు చేకూర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు బంటారం భద్రేశ్వర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలు, మొక్కలు అందజేస్తున్న విజయలక్ష్మి

మహిళల భద్రతకు షీటీంలు

యాలాల:

సమాజంలో మహిళల భద్రతే ముఖ్యమని యాలాల ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. మండలంలోని అగ్గనూరు ఉన్నత పాఠశాలలో షీటీం ఆధ్వర్యాన బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల, కళాశాలల్లో అమ్మాయిలను వేధించే పోకిరీల పట్ల షీ టీం సభ్యులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. యువతులు, మహిళలకు ఎలాంటి ఆపద ఎదురైనా వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మహిళల భద్రతపై వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. శిశు, మహిళా సంక్షేమం కోసం ప్రతిఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు. మహిళలను గౌరవించే చోటు సకల సౌభాగ్యాలతో కళకళలాడుతుందని తెలిపారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వంతో పాటు పోలీసు శాఖ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరన్‌కోట్ ఎస్ఐ రేణుకారెడ్డి, ఏఎస్ఐ మహిపాల్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పోలీసులు

న్యూస్ బాక్స్

కరన్‌కోట్ పీఎస్ పనితీరు భేష్



బదిలీపై వెళ్లిన కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న పోలీసులు

తాండూరు: డివిజన్‌లోని కరన్‌కోట్ పోలీస్ స్టేషన్ పనితీరు బాగుందని తాండూరు డీఎస్పీ రామచంద్రుడు ప్రశంసించారు. పీఎస్‌లో పని చేస్తున్న 10 మంది కానిస్టేబుళ్లు వివిధ పీఎస్‌లకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బుధవారం వారికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ.. డివిజన్‌లో కరన్‌కోట్ పోలీసుల పనితీరు బాగుందన్నారు. పీఎస్ పరిధిలో 50 వేల మొక్కలు కూడా నాటారని చెప్పారు. బదిలీపై వెళ్లిన కానిస్టేబుళ్లు విధి నిర్వాహణలో మంచిగా పని చేయాలని ఆయన సూచించారు. అనంతరం బదిలీపై వెళ్లిన కానిస్టేబుళ్లను శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రేణుకారెడ్డి, రాజుతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ సమాచారం

తాండూరు: పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపేయనున్నట్లు ఏఈ శివశంకర్ తెలిపారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ప్రాంతం, కుమ్మరిగల్లి, మార్వాడీబజార్‌లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కుల్కచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఇప్పాయిపల్లి ఎంపీటీసీ సభ్యురాలు సంధ్య సూచించారు. బుధవారం ఇప్పాయిపల్లిలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి, రుచి చూశారు.

ఇంటర్వ్యూ



సునీత
అంశం: గొర్రెల పంపిణీ
వెటర్నరీ వైద్యురాలు



ప్రశ్న: మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ఎన్ని గ్రామాలను మేకల పంపిణీ కోసం ఎంపిక చేశారు

జవాబు: మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో 14 గ్రామాలను ఎంపిక చేశాం.

ప్రశ్న: ఎంత మంది లబ్ధిదారులు ఈ పథకం కోసం ఎంపిక య్యారు.

జవాబు: 14 గ్రామాల్లో ఈ ఏడాది మొదటి విడత కింద 408 లబ్ధిదారులను ఎంపిక చేశాం.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎంత మంది డీడీలు కట్టారు.

జవాబు: 100మంది లబ్ధిదారులు డీడీలు చెల్లించారు.

ప్రశ్న: ఒక్క యూనిట్‌కు డబ్బులు ఎంత.

జవాబు: ఒక్క యూనిట్‌కు రూ.లక్ష 25 వేలు అందిస్తున్నాం.

ప్రశ్న: యూనిట్‌కు గొర్రెలు ఎన్ని

జవాబు: ఒక్కో యూనిట్‌లో 20 ఆడ గొర్రెలు, ఒక పొట్టేలు ఉంటుంది.

ప్రశ్న: మిగిలిన లబ్ధిదారులను ఎప్పుడు ఎంపిక చేస్తారు.

జవాబు: ప్రభుత్వం నుంచి ఇంకా ఆదేశాలు రాలేదు. రాగానే ఎంపిక ప్రక్రియ చేపడుతాం.

– పెద్దేముల్:

హలో సాక్షి..
వికారాబాద్ : 97053 48161
వికారాబాద్ అర్బన్ : 99598 42701
ధారూరు : 97053 47267
నవాబుపేట : 8978725066
మోమిన్‌పేట్ : 97053 47269
బంట్వారం : 99488 10667
మర్పల్లి : 95738 37413
అనంతగిరి : 99593 24600

సాక్షి
వికారాబాద్
గురువారం | ఆగస్టు | 24 | 2017

మన వికారాబాద్



గుంతతో వాహనదారుల చింత



ధారూరు: తాండూరు–వికారాబాద్ ప్రధాన రహదారిలో ధారూరు బస్టాండు వద్ద బీటీ రోడ్డుపై పెద్ద గుంత పడింది. తాగునీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. లీకేజీ అయిన నీరు గుంతలోకి చేరి మడుగులా మారింది. నీటి నిల్వతో రోడ్డు మరింత దెబ్బతిని ప్రమాదకరంగా మారుతోంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

శాంతిభద్రతల పరిరక్షణకు

అందరూ సహకరించాలి

ధారూరు శాంతి కమిటీ సమావేశంలో ఎస్‌ఐ సంతోశ్‌కుమార్, జెడ్పీటీసీ రాములు

మండపాలకు అనుమతులు తప్పనిసరి

కులమతాలకతీతంగా పండగలు జరుపుకుందామని పిలుపు



ధారూరు శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ సంతోశ్‌కుమార్, చిత్రంలో జెడ్పీటీసీ సభ్యుడు పట్లోళ్ల రాములు తదితరులు

ధారూరు: వినాయక ఉత్సవాలను కులమతాలకతీతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు పట్లోళ్ల రాములు సూచించారు. ధారూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన సంఘాలతో కలిసి శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ సంతోశ్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. కొంతమంది దురుద్దేశంతో ఉత్సవాల్లో అలజడులు సృష్టించే అవకాశం ఉందని, ఘర్షణ వాతావరణం తలెత్తకుండా అందరూ సహకరించాలని కోరారు. ఆకతాయిల కారణంగా మత సామరస్యానికి విఘాతం కల్గిస్తారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండపాలకు పోలీసుల అనుమతి తీసుకోవాలని చెప్పారు. డీజేలకు అనుమతి లేదని, రెండు బాక్సులు మాత్రమే పెట్టుకోవాలని స్పష్టం చేశారు. మండపాల వద్ద వలింటర్లు ఉండాలని,, రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వాడరాదని తెలిపారు. రోడ్డుకు అడ్డంగా, ప్రార్థన స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆస్పత్రుల వద్ద వినాయకులను ప్రతిష్ఠించొద్దని సూచించారు. ఊరేగింపులో మద్యం సేవించడం నిషిద్ధమన్నారు. మండపాల వద్ద, వినాయకుల శోభాయాత్రలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని గుర్తుచేశారు.



హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు

సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజునాయక్, కో–ఆప్షన్ సభ్యుడు హాఫీజ్, టీడీపీ, ఎంఐఎం పార్టీల మండల అధ్యక్షులు బాబాఖాన్, మోయిజ్‌ఖురేషి, సర్పంచ్‌లు ఎన్కెతల గోపాల్, పాండునాయక్, దేవుజ్యానాయక్, కావలి రాములు, కేరెళ్లి ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు అంజయ్య, రాంచంద్రయ్య, మల్లేశంగౌడ్, వెంకటయ్య, శివకుమార్, రాజుగుప్త, బాబూరావు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

త్రీఆర్స్ విధానం.. విద్యార్థులకు మేలు



ఉపాధ్యాయుల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎంఈఓ గోపాల్

నవాబుపేట: త్రీఆర్స్ విధానం వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఎంఈఓ గోపాల్ తెలిపారు. మండల కేంద్రంలో స్కూల్ కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదవడం, రాయడం, లెక్కలు త్రీఆర్స్ కార్యక్రమాన్ని చాలెంజ్‌గా తీసుకొని బోధించాలని సూచించారు. త్రీఆర్స్ ద్వారా 60 రోజుల్లో ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో కనీస సామర్థ్యాలు సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని చెప్పారు.

సెప్టెంబర్ 1వ తేదీ పింఛన్ విద్రోహ దినం

వికారాబాద్ అర్బన్: సెప్టెంబర్ 1వ తేన పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్, జిల్లా కోశాధికారి బాబూరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత పింఛన్ విధానం తిరిగి అమలు చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న సామూహిక సెలవును ఉద్యోగులు విజయవంతం చేయాలని కోరారు. అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపడతామని, సీపీఎస్ ఎత్తివేసే వరకు ఆందోళనలు చేస్తామని స్పష్టం చేశారు.

సామూహిక సెలవును జయప్రదం చేయాలి

వికారాబాద్ అర్బన్: సెప్టెంబర్ 1వ తేదీన జరిగే సామూహిక సెలవును విజయవంతం చేయాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్ కోరారు. వికారాబాద్ కొత్తగడి ఉన్నత పాఠశాలలో సామూహిక సెలవు పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీ తరువాత నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ ఒక శాపమని పేర్కొన్నారు. ఈ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని కోరారు. సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులందరూ సెలవు పెట్టి వికారాబాద్ ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నాకు చేద్దామని చెప్పారు. ఆలంపల్లి దర్గా నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందని, అందరూ విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎ ఈఏ మండల ప్రధాన కార్యదర్శి రఘునాథ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, సుభాష్, నీల్యా, అపర్ణ, సుజాత, శ్రీలత, ఝాన్సీ, సునీత, సయ్యద్ ఉన్నారు.



పోస్టర్ విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కుల్కచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఇప్పాయిపల్లి ఎంపీటీసీ సభ్యురాలు సంధ్య సూచించారు. బుధవారం ఇప్పాయిపల్లిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి భోజనం రుచి చూశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరందాములు, పాఠశాల చెర్మన్ చెన్నయ్య ఉన్నారు.



భోజనం పరిశీలిస్తున్న ఎంపీటీసీ

లోకల్ వాయిస్

నర్సాపూర్‌కు బస్సు వేయాలి



ధారూరు: మండలంలోని నర్సాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు వేయాలి. కొండాపూర్‌కలాన్ గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న మా గ్రామానికి బస్సు వేయాలని ఆర్టీసీ అధికారులు, ఎమ్మెల్యేను కోరినా ఎవరూ పట్టించుకోవడం లేదు. కొండాపూర్‌కలాన్ వరకు వచ్చే బస్సును నర్సాపూర్ వరకు పొడిగించాలి.

– రాజు, నర్సాపూర్ గ్రామం

రోడ్లు బాగు చేయాలి



వికారాబాద్ అర్బన్: మున్సిపల్ పరిధిలోని రామయ్యగూడలో రోడ్లు లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో సీసీ రోడ్లు వేసినా శాటిలైట్ పనుల కోసం ఎక్కడికక్కడ తవ్వేశారు. ఇటీవల వర్షాలకు రోడ్లన్ని పాడైపోయాయి. వీధుల్లో వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది. కొన్ని చోట్ల సీసీ రోడ్డు నిర్మాణాల్లేవు. వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ సమస్యలు అధికారులు పరిష్కరించాలి.

– గోపాల్, రామయ్యగూడ

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

12

మన వికారాబాద్

సాక్షి వికారాబాద్

గురువారం | ఆగస్టు | 24 | 2017

వెండితెర



జయ జానకీ నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30

నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00



బస్టాండులోకి వెళ్లని బస్సు

ధారూరు: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లోకి వెళ్లాల్సిన బస్సు రోడ్డుపైనే నిలిపారు. దీంతో బస్టాండులో వేచిచూస్తున్న ప్రయాణికులు రోడ్డుపైకి వచ్చి బస్సు ఎక్కేందుకు ప్రయాసలు పడ్డారు. హైదరాబాద్ నుంచి తాండూరుకు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సు బుధవారం బస్టాండులోకి వెళ్లకుండా రోడ్డుపైనే నిలిపారు.

మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ

- వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, సీఐ వెంకట్రామయ్య
- మట్టి వినాయకుల ప్రాముఖ్యంపై అవగాహన సదస్సు
- విద్యార్థులకు మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ



మట్టి గణేశ్ ప్రతిమను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, సీఐ



రాంమందిరంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న రిటైర్డు ఎంఈఓ

అనంతగిరి: మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడుదామని వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. వికారాబాద్‌లోని ఆర్య వైశ్య కల్యాణ మండపంలో బుధవారం ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవీ సేవాదల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయకుల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టి వినాయకులను వినియోగిస్తే నీటి కాలుష్యం తగ్గుతుందన్నారు. అనంతరం సీఐ వెంకట్రామయ్య మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమల్ని పూజించాలని సూచించారు. అందరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలని చెప్పారు. ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ వినాయకులతో నీరు కలుషితమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు రాంచంద్రయ్య, సలహాదారులు జయదేవ్, సతీశ్, నాయకులు లక్ష్మణ్, దోమ శ్రీకాంత్, బుస్స శ్రీకాంత్, రాఘవ, రాకేశ్, సందీప్, రవితేజ, అనిల్‌కుమార్, వెంకట్, రవితేజ, ప్రవీణ్, అరవింద్ పాల్గొన్నారు.



అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థులు

మట్టి వినాయకుల పంపిణీ

వికారాబాద్‌లోని రామమందిరంలో శ్రీరామ సేవా సమితి ప్రతినిధులు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ గోవర్ధన్‌రెడ్డి, ప్రతినిధులు కృష్ణ పంతులు, పాండు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు వికారాబాద్‌లో హిందూ ఉత్సవ సమితి సమావేశం

అనంతగిరి: వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం రాత్రి 7.30 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు హిందూ ఉత్సవ సమితి వికారాబాద్ కన్వీనర్ కృష్ణ పంతులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే సంజీవరావు, మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ హాజరవుతారని వివరించారు. సమావేశానికి వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మండపాల నిర్వాహకులు హాజరు కావాలని కోరారు.

బాధితులకు సీఎం సహాయనిధి అందజేత



సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరావు

మర్పల్లి: ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే సంజీవరావు తెలిపారు. మండల పరిధిలోని బూచన్‌పల్లి గ్రామానికి చెందిన శివాణి అనారోగ్యానికి గురవడంతో సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు చేయించుకుంది. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న కార్డు వర్తించకపోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధి బాలిక తండ్రి అంజిరెడ్డి దరఖాస్తు చేసుకున్నాడు. మంజూరైన రూ.6 వేల చెక్కును మర్పల్లిలో బుధవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

మట్టి వినాయకులనే పూజిద్దాం

కుల్కచర్ల: అందరం మట్టి వినాయకులనే పూజిద్దామని, పర్యావరణాన్ని కాపాడుదామని మండల కేంద్రంలోని విద్యార్థినులు నడుంకట్టారు. బుధవారం చెరువులోని మట్టిని తీసుకవచ్చి బాలికల పాఠశాలలో వినాయకులను తయారు చేశారు. మట్టి వినాయకులనే పూజించాలని తీర్మానం చేశారు. వినాయక ప్రతిమలను విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులు తయారు చేశారు.

సీపీఎస్ ఉద్యోగుల పాలిట శాపం



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బంట్వారం: సీపీఎస్ రద్దు కోరుతూ చేపడుతున్న సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవును ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘా నాయకులు పిలుపునిచ్చారు. బంట్వారంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట బుధవారం పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ఈఏ నాయకులు సుదర్శన్ మాట్లాడుతూ.. సీపీఎస్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు భరోసా లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1వ తేదీన సామూహికంగా సెలవు పెట్టాలని, వికారాబాద్‌లో ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్వర్, వెంకటయ్య, కుమార్, బందయ్య, రమేశ్, విజయ్‌కుమార్, యాదగిరి, యాదయ్య, అలవేలు, వెంకటలక్ష్మీ, కవిత, రాధిక, మస్రత్, గౌషియ, ప్రసాద్, విజయ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

దోమ: మండల పరిధిలోని దిర్సంపల్లి ఐలాబాద్ తండాలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆరుగురు విద్యార్థులకు వివిధ లోపాలు ఉండడంతో మెరుగైన చికిత్స కోసం రెఫర్ చేశారు. అనంతరం వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.



విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సురేశ్

ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేసుకోవాలి



కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతకు కేసీఆర్ కిట్ అందిస్తున్న వైద్యులు మురళీకృష్ణ

కుల్కచర్ల: గర్భిణులు తప్పని సరిగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మురళీ కృష్ణ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన ఎర్రగోవింద్ తండాకు చెందిన సుశీలకు కేసీఆర్ కిట్టు అందించారు. ప్రభుత్వ అసుపత్రులలో ప్రసవం చేయించుకున్నవారికి 12 వేల రూపాయలతో పాటు కేసీఆర్ కిట్టు పంపిణీ చేస్తున్నామన్నారు. గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.